APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 20 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 286 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు 3 లో..



పథకాల అమలులో పారదర్శకత ముఖ్యం 2 లో..

# భారత్ ధర్మసత్రం కాదు

## శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన

మిగతా 2వ పేజీలో..



మధ్యప్రదేశ్ మంత్రి

## విజయ్ షాపై సుప్రీం ఆగ్రహం

- మొక్కుబడి క్షమాపణలె అంగీకరించలేమని వెల్లడి
- కల్నల్ సోఫియాపై వ్యాఖ్యలపై సిట్ ఏర్పాటుకు ఆదేశం

2 లో..





# నిజాం నాటి నక్షాలకు మోక్షం

- వచ్చే వారం నుండి రీసర్వే!
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం
- అత్యాధునిక పద్ధతులను వాడుకొని భూ సర్వే
- ఐదు గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక
- రాష్ట్రంలో తరతరాలుగా సర్వేచేయని 413 గ్రామాలు

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్రంలో నిజాంనవాబుల కాలం నాటి నక్షాలకు మోక్షం కల్పించబోతున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో తరతరాలుగా సర్వే చేయని లేదా రికార్డులు లేని 413 గ్రామాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఈ సమస్యకు పరిష్కారం చూపలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పరిష్కారం చూపాలని నిర్ణయించుకున్నదని తెలిపారు. ఇందులో భాగంగా 413 గ్రామాల్లోని ఐదు గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, వచ్చే వారం నుంచి సర్వే చేస్తున్నామని చెప్పారు.

**పైలట్ మండలాలు ఇవే..**

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను సర్వేకు ఎంపిక చేశామన్నారు. ఏరియల్/ డ్రోన్ సర్వే రెండు పద్ధతుల్లో సర్వే నిర్వహిస్తామన్నారు. ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ పద్ధతుల్లో సర్వే చేసి జియో రిఫరెన్స్, క్యాడస్ట్రల్ మ్యాపులు,

మిగతా 2వ పేజీలో..



## జడ్జిలందరికి సమానంగా పెన్షన్

కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీ :**

అదనపు న్యాయమూర్తులతో సహా హైకోర్టు న్యాయమూర్తులందరికీ పూర్తి స్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని సోమవారం నాడు ఆదేశించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షలు పెన్షన్ చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండటంపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఉద్యోగంలో చేరిన తేదీ, వారు అడిషనల్ జడ్జిలుగా రిటైర్ అయ్యారా, ఆ తర్వాత పర్మనెంట్ పోస్టులు ఇచ్చారా? అనే దానితో ప్రమేయం లేకుండా జడ్జిలందరికీ పూర్తి పెన్షన్ చెల్లించాలని జస్టిస్ అగస్టిన్ జార్జి అభిప్రాయపడ్డారు. జడ్జీలు చేరిన సమయం, డిజిగ్నేషన్ ఆధారంగా వ్యత్యాసం చూపడం సమానత్వమనే ప్రాథమిక హక్కుకు విరుద్ధమని అన్నారు. శాశ్వత న్యాయమూర్తులకు ఇచ్చే పెన్షన్, రి-టైర్‌మెంట్ ప్రయోజనాలనే మృతిచెందిన అదనపు హైకోర్టు న్యాయమూర్తుల కుటుంబాలకూ ఇవ్వాలని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

# ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా

## సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి

మిగతా 2వ పేజీలో..



# నల్లమల అభివృద్ధికి కృషి

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్

**అమ్రాబాద్- నీలగిరివార్త :**

నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం'

మిగతా 2వ పేజీలో..





## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

2 లో..



## కేసీఆర్ అద్భుతమైన పాలనకు ఇవే సజీవ సాక్ష్యం!

- సంబంధిత ఫోటోలతో ఎక్స్ వేదికగా హరీశ్ రావు ఆసక్తికర ట్వీట్!
- నిన్నటి దాకా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్నారు
- నేడు అవే కేసీఆర్ ఆనవాళ్లు.. రేవంత్ సర్కార్‌కు దిక్కైనాయి

2 లో..



అందాల పోటీలకు రూ.300 కోట్లు

## పుష్కరాలకు రూ.35 కోట్లా?

- సీఎం రేవంత్‌ను నిలదీసిన బండి సంజయ్
- ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ.200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్

2 లో..



3 లో..

## రాష్ట్రానికి కావాల్సింది గ్లామర్ సీఎం కాదు, గుండె ఉన్న సీఎం

- అధికారం మత్తుతో తూగుతున్న సీఎంకు పరామర్శించే తీరికలేదా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

# మూడు తరాలపై అక్రమ విద్యుత్ కనెక్షన్ల మృత్యు కాటు




- ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాలవారు మృతి
- పాతబస్తీ గుల్జార్ హౌజ్ వద్ద జరిగిన ఘోర అగ్ని ప్రమాదం
- ఆదివారం ఉదయం 17 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన
- విషాదానికి మూలం అక్రమ కరెంట్ కనెక్షన్ ఉన్నట్టు తేలటంతో విచారణ

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

హైదరాబాద్ పాతబస్తీ గుల్జార్‌హౌస్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదం మృత్యుపాశాన్ని మోసుకొచ్చింది. ఈ ఘటనపై పోలీసులు, ఫైర్ సిబ్బంది ప్రాథమికంగా చేసిన దర్యాప్తులో ఓ కీలక విషయాన్ని బయట పెట్టింది. ఆ విషాదానికి మూలం అక్రమ కరెం ట్ కనెక్షన్ ఉన్న ఉన్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ప్రభావిత భవనానికి ఎదురుగా ఉన్న నగల దుకాణం రాత్రి మూత పడిన అనంతరం, అక్కడి కొన్ని కుటుంబాలు హైటెన్షన్ వైర్ నుంచి కరెంట్‌ను కొక్కెల ద్వారా అక్రమంగా వినియోగిస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమ లైన్‌ను ఉపయోగిస్తూ బాధిత కుటుంబం ఇంటి కరెంట్ మీటర్‌పై ఎక్కువ లోడ్ పడినట్లు

మిగతా 2వ పేజీలో..



## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు

మిగతా 2వ పేజీలో..

# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

- తాజాగా హర్యానా నుహ్‌లో మరొకరి అరెస్ట్
- అరెస్టయిన వారంతా ఐఎస్ఐకు సహకరిస్తున్న వారే

**న్యూఢిల్లీ :**

పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్న పలువురు భారతీయుల్ని అధికారులు గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, యూపీలో దాదాపు ఎనిమిది మంది గుఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టయిన వారిలో విద్యార్థి, యూట్యూబర్, వ్యాపారవేత్త, గార్డ్ తదితరులు ఉన్నారు. తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. హర్యానా లోని నుహ్‌లో ఓ అనుమానితుడిని అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడు మేవాట్ జిల్లా టౌరు తహసీల్‌లోని కంగర్కా గ్రామానికి చెందిన మహ్మద్ తారీఫ్‌గా గుర్తించారు. అతడు పాక్ ఏజెంట్లకు భారత సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించారు. కాగా, నుహ్‌లో ఇప్పటికే ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రజక గ్రామానికి చెందని అర్మాన్‌ను గూఢచర్యం ఆరోపణలపై రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది మంది అనుమానితుల్ని అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారిలో గజాలా (పంజాబ్), యాసీన్ మొహమ్మద్, నోమాన్ ఇలాహి (యుపీ), 26 ఏళ్ల అర్మాన్ (నుహ్), 25 ఏళ్ల దేవేంద్ర సింగ్ ధిల్లాన్ (కైతాల్), మహమ్మద్ ముర్తజా అలీ (జలంధర్), జ్యోతి మల్హోత్రా (హర్యానా యూట్యూబర్), షహజాద్ (యుపీ మొరాదాబాద్) ఉన్నారు. తాజా అరెస్ట్‌తో తొమ్మిది మంది గూఢచారులను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు అయ్యింది. వీరంతా పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్నట్లు

మిగతా 2వ పేజీలో..



## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

- దాడికిముందు పహల్గామ్‌ను సందర్శించినట్లు గుర్తింపు
- వీడియోలు తీసి పాక్‌కు పంపినట్లు నిర్ధారణ

2 లో..



## ఉపరితల ఆవర్తన ప్రభావం

తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి,

మిగతా 2వ పేజీలో..




2 లో..

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

- స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం
- తిప్పికొట్టిన భారత సైన్యం
- వీడియోలు విడుదల చేసిన ఆర్మీ

## పథకాల అమలులో పారదర్శకత ముఖ్యం

**సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు**



**అమరావతి- నీలగిరివార్త :** పథకాల అమలుతీరును, అధికారుల పనితీరును బేరీజు వేస్తానని, ఇందుకోసం మళ్లీ ఆకస్మిక తనిఖీలు తప్పవని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే నెల 12 నుంచే ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై సీఎం సమీక్షించారు. ప్రజా సేవ పథకాల అమలు, సంక్షేమ పథకాల పూర్తిస్థాయి సంతృప్తి ఇంకా కనిపించాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. పథకాలు, పౌరసేవలపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్లో ప్రజలకు పూర్తిస్థాయి సంతృప్తి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. దీపం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై పరిశీలించాలన్నారు. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సీఎం మార్గనిర్దేశం చేశారు. ఆర్టీసీ సేవల్లో ఇంకా మార్పులు రావాలని, నాణ్యత పెరగాలన్నారు సీఎం చంద్రబాబు సూచించారు.

## పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

మొదటి పేజీ తరువాయి

గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు-..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు వీరంతా అని చెప్పుకోవాలి. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు- భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే.. జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది. పంజాబ్‌లోని మస్తఫర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్హన్ పాటియాల లోని ఖల్సా కాలేజీలో ఎమ్ఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు. పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు- ఒప్పుకున్నాడు. తారిఖ్‌ది హర్యానాలోని కంగర్హా గ్రామం. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి. 23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు. హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు. 24 ఏళ్ల నౌమాన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా. నౌమాన్ హర్యానాలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టు-కున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి. అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి. ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రవాణా చేస్తుంటాడు. పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు. దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది. మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.

## ఉపరితల ఆవర్తన ప్రభావం

మొదటి పేజీ తరువాయి

సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి

పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## మూడు తరాలపై అక్రమ కనెక్షన్ల మృత్యు కాటు

మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. అదే లోడ్ కారణంగా మీటర్‌బాక్స్‌లో మంటలు చెలరేగినట్టు ఆ మంటలు మొదట మీటర్ బాక్స్‌లో వచ్చి, ఆ బాక్స్ పక్కన ఉన్న ఉడెన్ షోకేజ్‌ను అంటుకున్నాయి.అక్కడ నుంచి మంటలు మరింతగా వ్యాపించి ఏసీ కంప్రెసర్ వరకు తాకాయి. అప్పటికే భవనం పై అంతస్తుల్లో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు ఏమీ గ్రహించకుండానే మంటలు ఇంటి అంతటా విస్తరించాయి. ఈ ప్రమాదానికి కారణమైన అక్రమ కరెంట్ కనెక్షన్లపై పోలీసులు, ఫైర్ సిబ్బంది ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించారు.హైటెన్షన్ లైన్ల నుంచి వ్యక్తిగతంగా కరెంట్ తీసుకోవడాన్ని గమనించి,విద్యుత్ శాఖ అధికారుల కు సమాచారంఇచ్చినట్టుతెలుస్తోంది.ఈ నేపథ్యం లో స్థానికంగా మరిన్ని ఇలాంటి అక్రమ కనెక్షన్లున్నాయా అనే దానిపై విచారణ కొనసాగుతోంది.ఈ ఘటన తో చిన్నచిన్న నిబంధనల ఉల్లంఘన ఎంతటి ప్రాణ నష్టం కలిగించగలదో? మరోసారి తేలిపోయింది.మూడు తరాలను మింగేసి అగ్నిప్రమాదం హైదరాబాద్‌లోని పాతబస్తీ గుల్జార్ హౌజ్ వద్ద ఘోర అగ్ని ప్రమాదం జరిగి ఆదివారం ఉదయం 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే! వారందరూ ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాలవారు. గుల్జార్‌హౌజ్ వద్ద ముత్యాల వ్యాపారి ప్రహ్లాద్ మోదీ(73)కి జీ ప్లస్ 2 బిల్డింగ్ ఉంది. కింద పోర్షన్‌లో వారికి 3 ముత్యాల దుకాణాలు ఉన్నాయి. ప్రహ్లాద్ మోదీ తాత దాదాపు 150 ఏళ్ల క్రితం ముత్యాల వ్యాపారం చేసేందుకు హైదరాబాద్ వచ్చారు. గుల్జార్ హౌజ్ వద్ద ఓ బిల్డింగ్ కొని వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ వ్యాపారాన్ని ప్రహ్లాద్ మోదీ తండ్రి పూనంచంద్ కొనసాగించారు.అతడి నుంచి ఈ వ్యాపారాన్ని ప్రహ్లాద్ మోదీ, అతడి సోదరుడు రాజేంద్ర కుమార్ మోదీ తీసుకున్నారు. బిల్డింగ్‌లోని కింది భాగంలో ముత్యాల వ్యాపారం చేస్తున్న ప్రహ్లాద్ మోదీ, అదే బిల్డింగ్‌లోని పై రెండు అంతస్తుల్లో కొడుకులు, మనుమలతో కలసి ఉంటున్నారు. ప్రహ్లాద్ మోదీకి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు.చిన్న కుమారుడు పంకజ్ మోదీ, భార్య ముగ్గురు పిల్లలతో తండ్రి వద్దే ఉంటున్నాడు. అగ్ని ప్రమాదంలో ప్రహ్లాద్ మోదీ దంపతులతో పాటు వారి కుమారుడు,ఇద్దరు కుమార్తెలు మనుమలు, మనవరాళ్లు ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాలవారు మృతి చెందడంతో బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై సుప్రీం ఆగ్రహం

- మొక్కుబడి క్షమాపణలె అంగీకరించలేమని వెల్లడి
- కల్నల్ సోఫియాపై వ్యాఖ్యలపై సిట్ ఏర్పాటుకు ఆదేశం



**న్యూఢిల్లీ :** ఆర్మీ అధికారిణి కర్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిం ది. ఈ విషయంలో ఆయన క్షమాపణలను అంగీకరిం చలేమన్న అత్యున్నత న్యాయస్థానం.. మంత్రి వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని ఆదే శించింది. మొక్కుబడి క్షమాపణలు అంగీకరించలేమి హెచ్చరించింది. అయితే, ప్రస్తుతానికి ఆయన అరెస్టుపై స్టే విధించింది. క్షమాపణలు ఎక్కడ చెప్పారు? ఎలా చెప్పారు? సారీ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడి నట్లు నటిస్తారు. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారు స్తారు. ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏంటని జస్టిస్ సూర్య కాంత్ ప్రశ్నించారు. మీరో ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి.ప్రతీ పదాన్ని ఆచితూచి మాట్లాడాలి. మీ వీడియోను మేం చూశాం. చాలా అభ్యంతరకరంగా మాట్లాడారు. మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వ్యాఖ్య లపై విచారణకోసం మంగళవారం ఉదయం 10 గంట ల్లోపు సిట్‌ను ఏర్పాటు చేయాలని మధ్యప్రదేశ్ డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్రానికి చెందని ముగ్గురు ఐపీఎస్‌లు అందులో ఉండాలని, వారిలో ఒకరు ఎస్పీ ర్యాంక్ కలిగిన మహిళా అధికారి ఉండాలని సూచించింది. అయితే, ప్రస్తుతానికి అరెస్టు నుంచి మిన హాయింపు కల్పించిన కోర్టు.. విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయన క్షమాపణలు చెప్పాలని గత విచారణలో న్యాయస్థానం ఆదేశించింది.

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**అమ్రాబాద్ :** భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి వఅన్నారు. తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టు-కు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.



జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

# కేసీఆర్ అద్భుతమైన పాలనకు ఇవే సజీవ సాక్ష్యం!

- సంబంధిత ఫోటోలతో ఎక్స్ వేదికగా హరీశ్ రావు ట్వీట్!
- నిన్నటి దాకా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్నారు
- నేడు అవే కేసీఆర్ ఆనవాళ్లు.. రేవంత్ సర్కార్‌కు దిక్కైనాయి

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన పాలనకు సజీవ సాక్ష్యం అంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ వేదికగా మిస్‌వరల్డ్ కంటెస్టెంట్స్ తెలంగాణలో సందర్శించిన పలు ప్రాంతాల ఫోటోలను ఆయన షేర్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో మిస్‌వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే! ప్రపంచ సుందరీమణులు రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో రోజుకో ప్రదేశం సందర్శిస్తున్నారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, నాగార్జునసాగర్ వద్ద ఉండే బుద్ధవనం, జూబ్లీహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, తెలంగాణ సచివాలయాన్ని అందాల భామలు సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఎక్స్ వేదికగా హరీశ్ రావు ఆసక్తికర ట్వీట్ చేశారు.కేసీఆర్ అద్భుతమైన పాలనకు సజీవ సాక్ష్యం భవిష్యత్ తరాలకు నిలువెత్తు నిదర్శనం. ఎవరు అవునన్నా, కాదన్నా తెలంగాణ అభివృద్ధి చిహ్నాలు అవి, బీఆర్ఎస్ పాలన కీర్తి కిరీటాలు చెరిపేస్తే చెరిగేవి కావు, దాచేస్తే దాగేవి కావు. జై కేసీఆర్, జై తెలంగాణ అంటూ హరీశ్ రావు ట్విట్టర్‌లో ఆయన పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. నెటిజన్లు సైతం దీనిపై స్పందిస్తున్నారు. నిన్నటి వరకు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని అన్నారు. నేడు అవే కేసీఆర్ ఆనవాళ్లు రేవంత్ సర్కార్ కు దిక్కైందని, కేసీఆర్ ఆనవాళ్ల ముందు ప్రపంచ సుందరీమణులు అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# అందాల పోటీలకు రూ.300 కోట్లు.. పుష్కరాలకు రూ.35 కోట్లా?

- సీఎం రేవంత్‌ను నిలదీసిన బండి సంజయ్
- ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ.200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**



కాళేశ్వరం సరస్వతి పుష్కరాల సందర్భంగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతి కలయికతో ప్రఖ్యాతిగాంచిన త్రివేణి సంగమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు పుణ్యస్నా నం చేశారు. అనంతరం ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కారాల స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద పుష్కర పండగకు విడుదల చేసిన 35 కోట్ల రూపాయలు ఏర్పాట్లకు సరిపోవన్నారు. యూపీ రాష్ట్రంలో కుంభ మేళా కు 50 కోట్ల మందికి బీజేపీ ప్రభుత్వం సరిపడ నిధులు విడుదల చేసి ఘనంగా నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పుష్కరాలను కుంభమేళ తరహాలో కోట్లాది మందిని తరలించి ఘనంగా నిర్వహించే వాళ్ళమని చెప్పారు. అందాల పోటీలకు రూ. 300 కోట్లు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడం ఏంటి? అని ప్రశ్నించారు. పుష్కరాలను ఈ ప్రాంతానికి పరిమితి చేయడం పద్ధతి కాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వచ్చే పుష్కరాలకు ఎక్కువ బడ్జెట్ విడుదల చేసి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో కాళేశ్వరానికి చెడ్డపేరు వచ్చిందని పుష్కరాలతోనైన మంచి పేరు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం కోట్లు వెచ్చించిన నిధులు విడుదల చేయలేదని తెలిపారు. సీఎం రేవంత్ ఇచ్చిన రూ. 200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

- దాడికిముందు పహల్గామ్‌ను సందర్శించినట్లు గుర్తింపు
- వీడియోలు తీసి పాక్‌కు పంపినట్లు నిర్ధారణ

**న్యూఢిల్లీ :** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి.పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచు కున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు- తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు- కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు గుర్తించారు. ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్‌జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు- అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది.
ఇండోనేషి యాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చి నట్లు- దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపా రు.ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు జ్యోతి రాతపూర్వకంగా అంగీకరించినట్లు సమాచా రం. జ్యోతితోపాటు మరో ఐదుగురి గుట్టును కూడా అధికారులు బయటపెట్టారు. వారంద రినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

- స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం
- తిప్పికొట్టిన భారత సైన్యం
- వీడియోలు విడుదల చేసిన ఆర్మీ

**న్యూఢిల్లీ :**

పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు- పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్ట్రన్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

## భారత్ ధర్మసత్రం కాదు

మొదటి పేజీ తరువాయి

వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ ప్రక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది.అన్ని దేశాల నుంచి వచ్చేవారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం సూచించింది.

## నిజాం నాటి నక్షాలకు మోక్షం

మొదటి పేజీ తరువాయి

హక్కుల నమోదు పత్రాలను తయారుచేస్తారని తెలిపారు.

**పాదర్శకత, భూవివాదాలకు శాశ్వత పరిష్కారం**

నూతన విధానాల వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూయాజమాన్యంలో స్పష్టత వస్తుందన్నారు, ఫలితంగా రైతులు,గ్రామీణ భూయజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. రీసర్వేకోసంఅనుభవంగల ఆర్వీ అసోసియేట్స్, మార్వెల్ జియో స్పేషియల్, ఐఐసి టెక్నాలజీస్, నియో జియో, డ్రోగో డ్రోన్ సంస్థలను ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. ఆధునిక యంత్రాలు, టెక్నాలజీని వాడుకునిశాశ్వతంగాభూసమస్యల్ని సమస్యలను పరిష్కరించే దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

**పాదర్శకత, వివాద పరిష్కారం**

నూతన విధానాల వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూయాజమాన్యంలో స్పష్టత వస్తుందన్నారు, ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమా నులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. రీ సర్వే కోసం అనుభవంగల ఆర్వీ అసోసియేట్స్, మార్వెల్ జియో స్పేషియల్, ఐఐసి టెక్నాలజీస్, నియో జియో, డ్రోగో డ్రోన్ సంస్థలను ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. ఆధునిక యంత్రాలు, టెక్నాలజీని వాడుకుని శాశ్వతంగా భూ సమస్యలను పరిష్కరించే దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా

మొదటి పేజీ తరువాయి

వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటుంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

## నల్లమల అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి


పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# కట్టిన ఇంటికి సున్నం వేసినట్లు

- శిల్పా లే అవుట్ ఫేజ్- 2 ఫ్లై ఓవర్‌పై కాంగ్రెస్ ప్రగల్భాలు
- నిధులిచ్చి 70% పూర్తి చేసిన బీఆర్ఎస్
- మిగిలిన 30 % నిర్మాణానికి 16 నెలలు సాగదీసిన కాంగ్రెస్
- తామే పూర్తి చేశామంటూ అబద్ధపు ప్రచారం
- ఐటీ ఉద్యోగుల విస్మయం

**శేరిలింగంపల్లి, కొండాపూర్ :** సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్న చందంగా మారింది ప్రజా పాలన ప్రభుత్వ పనితీరు%ా%తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి..కాగితాల్లోనే ప్రాజెక్టుల పేర్లు మార్చారే తప్ప చెక్కు చెదరని నిర్మాణాలపై కేసీఆర్ వేసిన ముద్రను చెరపడం సాధ్యపడడం లేదు..సచివాలయం, అంబేద్కర్ భారీ విగ్రహం ఇలా ఒక్కటేమిటీ తాజాగా ఎస్ఆర్‌డీపీ ఫలాలను సైతం తమ ఖాతాల్లోకి వేసుకుంటూ వస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.



**సిగ్నల్ రహిత ప్రయాణమే లక్ష్యంగా..**

కేసీఆర్ ప్రభుత్వం సిగ్నల్ రహిత ప్రయాణమే లక్ష్యంగా రూ.5112.36 కోట్ల అంచనా వ్యయంతో 47 ప్రాజెక్టులు చేపట్టగా, 36 ప్రాజెక్టులను అనతికాలంలోనే పూర్తి చేసి.. వాటి ఫలాలను నగర పౌరులకు అందజేసింది. 16 నెలల కాంగ్రెస్ పాలనలో పురోగతిలో తుది దశలో ఉన్న ఫ్లై ఓవర్లను అందుబాటులోకి తెచ్చి..తామే తీసుకువచ్చామని గొప్పలు చెప్పుకుంటూ వస్తున్నది. ఇప్పుడు ఈ గొప్పల జాబితాలో శిల్పా లే అవుట్ ఫేజ్-2ను చేర్చింది.దాదాపు 70 శాతం బీఆర్ఎస్ హయాంలో పూర్తి చేసుకున్న ప్రాజెక్టును నెలల వ్యవధిలోనే పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును ఏడాదిన్నర సమయం తీసుకుని అటు వాహనదారులను, ఇటు స్థానికులను ముప్ప తిప్పలు పెట్టడమే కాకుండా ప్రాజెక్టు నిర్మాణ మొత్తాన్ని 16 నెలల్లోనే పూర్తి చేశామంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసుకుంటున్నది. ప్రాజెక్టు మొత్తాన్ని గడిచిన 16 నెలల్లో శిల్పా లే అవుట్ నిర్మాణ పనులను పూర్తి చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తుండడంపై ఐటీ ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని కప్పిపుచ్చుతూ మేమే చేశామంటూ ప్రగల్భాలు పలుకుతూ వాస్తవాలు దాచే ప్రయత్నం చేస్తుందని మరికొందరు నెటిజన్లు మండిపడ్డారు. వాస్తవంగా 1.1 కిలోమీటర్ల మేరలో రూ.446.13కోట్ల అంచనాతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు తొలుత 23 మే 2018లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.330 కోట్ల అంచనాతో పరిపాలన అనుమతులు ఇచ్చి పనులకు శ్రీకారం చుట్టడం గమనార్హం. సవాల్‌గా మారిన భూ సేకరణను సమర్ధవంతంగా పూర్తి చేసి పనుల్లో వేగం పెంచింది. ఈ లోగా 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పర్యవేక్షణ లేమి కారణంగా ప్రాజెక్టు నిర్ణీత గడువును వాయిదా వేస్తూ దాదాపుగా మూడు సార్లు లక్ష్యం గడువును పెంచారు.

**ట్రాఫిక్ అధికమవ్వడంతో..**

బీఆర్ఎస్ హయాంలో అప్పటి పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ముందు చూపుతో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు (ఎస్ఆర్‌డీపీ) కింద గచ్చిబౌలి ప్రాంతంలో నెలకొన్న పలు ఐటీ కారిడార్లను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్యను తగ్గించడంతోపాటు భవిష్యత్తు అవసరాలను అనుగుణంగా గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్ ప్రధాన కూడలిలో రూ: 466.13 కోట్ల భారీ వ్యయంతో శిల్ప లేఅవుట్ ఫ్లైట్క ఓవర్ నిర్మాణం పనులు రెండు దశల్లో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.

కాగా మొదటి దశలో భాగంగా శంషాబాద్ ఓఆర్ఆర్ వైపు నుంచి శిల్పా లేఅవుట్ మైండ్ స్పేస్(మాదాపూర్) వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేరకు వై ఆకారంలో శిల్పా లేఅవుట్ మొదటి దశ ఫ్లైట్కఓవర్ నిర్మాణం శరవేగంగా పూర్తి చేసి 25 నవంబర్ 2022 లోనే ప్రారంభించారు. అనంతరం రెండో దశ నిర్మాణ పనులు ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వైపు గచ్చిబౌలి ప్రధాన కూడలి మీదుగా 1.2 కిలోమీటర్ల మేరకు 26 మీటర్ల వెడల్పు తో 6 లేన్ల విశాలమైన మల్టీ లెవెల్ ఫ్లై ఓవర్ రూ. 178 కోట్ల వ్యయంతో పనులు చేపట్టారు. పనులు చురుగ్గా సాగుతున్న వేళ 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనులను అశ్రద్ధ చేసి కాలయాపన చేస్తూ వచ్చింది. ఫలితంగా ఆ ప్రాంతంలో ఊహించని విధంగా ట్రాఫిక్ ఇబ్బందులు అధికమవ్వడంతో ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, వివిధ విభాగాల ఒత్తిడి మేరకు శిల్పా లే అవుట్ ఫ్లైఓవర్ రెండో దశ నిర్మాణ పనులపై దృష్టి సారించింది. 2025 జనవరి నాటికి పూర్తి కావాల్సిన పనులు ఆదిశగా జరగలేదు.

తొలుత గతేడాది మార్చి, సెప్టెంబర్, ఆ తర్వాత ఈ ఏడాది ఈ నెల 15వ తేదీ వరకు పూర్తి చేయాలని లక్ష్యాన్ని ఖరారు చేసుకున్నారు. కానీ గచ్చిబౌలి కూడలిలో రహదారికి ఇరువైపులా ఉన్న భవనాల స్థల సేకరణను జాప్యంగా పేరొంటూ పనులను నత్తనడకన సాగించడం గమనార్హం. కాగా, గచ్చిబౌలి జంక్షన్ నుంచి నానక్ రాం గూడ టోల్‌గేట్ వరకు పెద్ద ఎత్తున వాహనాలు ట్రాఫిక్ జామ్‌లో నిలిచిపోతున్నాయి. ఫలితంగా ట్రాఫిక్ జామ్‌లో చికుకొని ఐటీ ఉద్యోగులు నిత్యం అవస్థలు పడుతున్నారు.

**తాజా టార్గెట్‌లో పూర్తి చేసేనా?**

ఈ నెలాఖరు నాటికల్లా ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఇటీవల కాలంలో కమిషనర్ తరచూ పర్యటనలు చేస్తూ అధికారులను దిశానిర్దేశం చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ పది రోజుల వ్యవధిలోనే రెండు సార్లు పర్యటించారు. సోమవారం కమిషనర్ పర్యటించి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వాస్తవంగా తుది దశలో చేపట్టాల్సిన సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ, ఫ్లైట్క ఓవర్‌కి ఇరువైపులా రాంపుల నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదు. కొండాపూర్ వైపు ర్యాంపు నిర్మాణ పనులు కొనసాగుతున్న పెయింటింగ్ పనులు ఫ్లైట్కఓవర్ కింద గ్రీనరీ పనులు ఇంకా చేపట్టాల్సి ఉంది. కాగా అధికార యంత్రాంగం మాత్రం జూన్ మొదటి వారంలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తుండడం గమనార్హం.

## రాష్ట్రానికి కావాల్సింది గ్లామర్ సీఎం కాదని, గుండె ఉన్న సీఎం

### - అధికారం మత్తుతో తూగుతున్న సీఎంకు పరామర్శించే తీరికలేదా?

### - బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త :** సీఎం రేవంత్‌రెడ్డి అధికార మత్తులో తూగుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ధ్వజమెత్తారు. అగ్నిప్రమాదంలో అమాయకులు సజీవదహనమైనా, ఎందరో క్షతగాత్రులుగా మిగిలినా సీఎంకు ఏమీ పట్టడం లేదని ఎక్స్ వేదికగా విమర్శించారు. ఢిల్లీ నుంచి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఫోన్ చేసి, జరిగిన ప్రమాదంపై ప్రభుత్వ చర్యల గురించి ఆరా తీస్తే హైదరాబాద్‌లోనే ఉన్నా సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఒక్క అడుగు బయటపెట్టి బాధితులను పరామర్శించడానికి ఘటనా స్థలానికి వెళ్లలేదని, అందాల పోటీలని తిరుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి కావాల్సింది గ్లామర్ సీఎం కాదని, గుండె ఉన్న సీఎం కావాలన్నారు.

**ఘటనా స్థలానికి వెళ్లాలన్న బాధ్యత సీఎం మరిచారా?**

**మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి**

ఘటనా స్థలానికి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లకపోవడాన్ని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పే బాధ్యతను రేవంత్‌రెడ్డి మరిచారని విమర్శించారు. ముఖ్యమంత్రికి అందాల పోటీలు, విహారయాత్రలు, ఫొటోషూట్‌లు తప్ప ప్రజల ప్రాణాలు పట్టవా? అని మండిపడ్డారు. ఎక్కడో ఉన్న ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పక్కరాష్ట్రాల మంత్రులు స్పందిస్తున్నా, సీఎంకు ఈ ఘటన చాలా చిన్నగా కనిపించడం సిగ్గుచేటన్నారు.

## కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు

### పుణ్యస్నానాల కోసం తరలి వస్తున్న భక్తులు

**కాళేశ్వరం :** కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు– ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు– చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆదివారం పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు.

## రాజ్‌భవన్‌లో చోరీ.. హార్డ్ డిస్కులు మాయం




**హైదరాబాద్:** రాష్ట్రంలో మరో సంచలనం చోటుచేసుకున్నది. ఇప్పటివరకు సాధారణ పౌరులు, అధికారులు, రాష్ట్ర మంత్రుల ఇండ్లలోనే చోరీలు జరిగాయి. ఇప్పుడు ఏకంగా రాష్ట్ర ప్రథమ పౌరుడి నివాసం, అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ, సీసీ కెమెరాలతో నిఘా ఉండే రాజ్‌భవన్‌లో దొంగతనం జరిగింది. గవర్నర్ అధికార నివాసంలోకి దర్జాగా వెళ్లిన ఓ వ్యక్తి.. మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ రూమ్‌లోకి చొరబడి హార్డ్ డిస్కులు ఎత్తుకెళ్లాడు. ఇంతకూ ఇది ఇంటి దొంగల పనా లేదా మరెవరి పాత్రైనా ఉన్నదా? నిత్యం హై సెక్యూరిటీతో, సీసీ కెమెరాల నిఘాలో ఉండే రాజ్‌భవన్‌లో ఓ అంగతకుడు చోరీకి పాల్పడ్డాడు. రాజ్ భవన్ సుధర్మ భవన్‌లో విలువైన హార్డ్ డిస్క్‌లు ఎత్తుకెళ్లాడు. మే 14న రాత్రి హెల్మెట్ ధరించి వచ్చిన వ్యక్తి సుధర్మ భవన్‌లో మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ రూమ్‌లోకి వెళ్లినట్లు సీసీటీవీల్లో గుర్తించారు. మొత్తం నాలుగు హార్డ్ డిస్క్‌లు మాయమైనట్లు సిబ్బంది నిర్ధారించారు. ఈ మేరకు రాజ్‌భవన్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీస్ సిబ్బంది సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. హార్డ్‌డిస్క్‌లలో రాజ్‌భవన్ వ్యవహారాలతోపాటు.. కీలకమైన కొన్ని రిపోర్ట్‌లు, ఫైళ్లు ఉన్నట్టు తెలుస్తున్నది. అసలు ఆరోజు హెల్మెట్‌తో కంప్యూటర్ రూమ్‌లోకి ఎవరు వెళ్లారనే దానిపై పోలీసులు దృష్టిసారించారు.

# మంటలు ఆర్పడంలో ఆలస్యమైందా?

- వసతులు సరిగా లేవనే విమర్శలు
- అగ్నిమాపక వాహనాల్లో నీటిని నింపడంలో ఆలస్యమనే ఆరోపణలు
- గుల్జార్‌హౌస్ ఘటనపై భిన్నాభిప్రాయాలు
- రోబోను తెచ్చినా.. అవసరం రాలే..
- పొగతోనే భారీ ప్రాణ నష్టం జరిగిందా..?






**చార్మినార్:** గుల్జార్ హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ఫైర్ సిబ్బందికి సరైన వసతులు లేకపోవడంతో వేగంగా మంటలు ఆర్పేందుకు లోపలికి వెళ్లలేకపోయారనే విమర్శలు వస్తున్నాయి. ఘటనా స్థలికి వెళ్లేందుకు మెట్లు చిన్నగా ఉండడం, వెళ్లడానికి ఫైర్ సిబ్బంది ఇతర ఏర్పాట్లు చేశారు. అలాగే ప్రధానంగా మంటలు, పొగ, ప్రమాదకరమైన గ్యాస్‌ల నుంచి రక్షణ పొందేందుకు ఉపయోగించే బ్రీతింగ్ మాస్క్‌లు సరిగ్గా లేకపోవడంతో ఘటనా స్థలికి వెళ్లిన సిబ్బంది కొద్దిసేపు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటికి తోడు మంటలను ఆర్పేందుకు ఫైరింజన్లలో నీరు కూడా లేదనే ఆరోపణలు వచ్చాయి. ఇలాంటి కారణాలతో సహాయక చర్యలో ఆలస్యం జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. అగ్నిప్రమాదం చిన్నదే అయినా పొగ ఎక్కువగా రావడంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగింది.

**నీటిని నింపడంలో ఆలస్యం.. ?**

గుల్జార్ హౌస్‌లో 11 అగ్నిమాపక యంత్రాలు మంటలు అర్పేందుకు ఘటనాస్థలికి వచ్చాయి. అయితే ఇక్కడకు వచ్చిన అగ్నిమాపక వాహనాల్లో నీటిని నింపడంలో ఆలస్యం జరిగిందనే బాధిత కుటుంబాల నుంచి విమర్శలు వస్తున్నాయి. వేసవి కాలం కావడంతో నీటిని నింపుకోవడానికి ప్రయత్నించిన అగ్నిమాపక నియంత్రణ వాహనాల్లో అక్కడక్కడ నీటిని నింపేందుకు జలమండలి సిబ్బంది నిరాకరించారనే ఆరోపణలు వస్తున్నాయి.

**రోబోను వాడాలనుకున్నారు..**

గుల్జార్ హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని నివారించేందుకు అగ్నిమాపక శాఖ అధికారులు రోబోను వాడాలనుకున్నారు. అయితే రోబోను వాడేంతగా ప్రమాద తీవ్రత లేదని గుర్తించి దానిని తిరిగి వెనక్కి పంపించారు. గుల్జార్ హౌస్ ప్రమాద ఘటనకు షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదాన్ని గుర్తించేందుకు క్లూస్‌టీమ్ ఘటన స్థలికి వెళ్లినా భవనం పూర్తిగా దెబ్బతినడంతో లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్ వాడకం పరిమితికి మించి వాడుతున్న క్రమంలోనే షార్ట్ సర్క్యూట్ సంభవించి ఉంటుందని ఇప్పటికే అధికార యంత్రం ఒక నిర్ధారణకు వచ్చింది. అగ్నిమాపక శాఖ వద్ద సరిపోయినన్ని మాస్క్‌లున్నాయి.. సరిపోయినంత నీళ్లు ఉన్నాయి.. ప్రమాదాన్ని బట్టి ఉపయోగించేందుకు అన్ని సదుపాయాలు ఉన్నాయని సికింద్రాబాద్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ అఫీసర్ శ్రీదాస్ తెలిపారు. మంటల్లో చిక్కుకున్న వారిని మానవ సహాయం సరిపోకపోతే రోబోను రంగంలోకి దించేందుకు సిద్ధమయ్యాం..కానీ అక్కడ ప్రమాదం చిన్నదని.. అయితే పొగ ఎక్కువగా రావడంతోనే ప్రాణ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**కేసు నమోదు..**

గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటనపై చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనపై ఆదివారం చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో మృతుల బంధువు ఉత్కర్ష్ మోడీ ఫిర్యాదు చేశారు. అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలపై దర్యాప్తు చేయాలని ఫిర్యాదులో కోరారు. 6:45 కు తన తండ్రి వినోద్‌మోడీకి సమీప బంధువు రోహిత్ ఫోన్ చేసి అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పారు.. తాము హుటాహుటినా వెళ్లి చూసేసరికి ఫైర్ సిబ్బంది సహాయకచర్యలో ఉన్నారన్నారు. 17 మంది అపస్మారక స్థితిలో ఉన్నవారిని బయటికి తీసి ఆస్పత్రికి తరలించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**స్వచ్ఛందంగా వ్యాపారాలు మూసివేసి..**

అగ్ని ప్రమాద ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోవడంతో హైదరాబాద్, సికింద్రాబాద్ పెరల్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం స్వచ్ఛందంగా తమ వ్యాపారాలను మూసివేసి సంతాపం ప్రకటించారు. చార్మినార్ సమీపంలోని శివాలయంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమానికి మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మహమూద్ అలీ, తలసాని తదితరులు హాజరయ్యారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**కాపాడుకునేవాళ్లమేమో..?**

ఘటనా స్థలంలోనే ముగ్గురు చనిపోగా, చికిత్సనందించే క్రమంలో 14 మంది ప్రాణాలు విడిచారు. విపరీతమైన పొగను పీల్చుకోవడం మూలంగా స్పృహ తప్పి పడిపోయి, అగ్నికి ఆహుతయ్యారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ అందించి ఉంటే కొద్దిమందినైనా కాపాడే ఆస్కారం ఉండేదంటూ.. పలువురు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెల్లవారుజామున వ్యాపించిన మంటల కారణంగా ఇంట్లోని వస్తువులన్నీ కాలుతుండటంతో ఒక్కసారిగా వాటి నుంచి వెలువడే పొగలో కార్బన్ మోనాక్సైడ్, స్మోక్ డస్ట్, అధిక ఉష్ణోగ్రత ఉండటం మూలానా వాటిని పీల్చిన వారందరూ ఆక్సిజన్ అందకపోవడంతో ఇబ్బందిపడ్డారు. దట్టమైన పొగ కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లారు. మంటలు మరింత ఎక్కువ కావడం మూలంగా వారి శరీరాలు దాదాపు 50 నుంచి 60 శాతం వరకు కాలిపోయాయని ఫోరెన్సిక్ వైద్యులు సైతం వెల్లడించారు. ఊపిరి పీల్చుకునేందుకు నరకయాతన పడుతున్న వారికి సత్వరంగా ఆక్సిజన్ అందిం ప్రాథమిక వైద్యమందించి ఉంటే మరణాల సంఖ్య తగ్గేదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి ఘటనాస్థలం నుంచి ఆసుపత్రులకు తరలించేవరకు అంబులెన్స్‌లలో అక్సిజన్ అందించి ఉంటే వారిలో కొంతమందినైనా కాపాడే ఆస్కారం ఉందంటూ స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**ఏడు అంబులెన్స్‌లు మాత్రమేనా..**

అగ్నిప్రమాదం సంభవించగానే మొదట గోషామహల్ నుంచి ఒక్క అంబులెన్స్ మాత్రమే ఘటనాస్థలానికి చేరుకుంది. ఆ తరువాత ప్రమాద తీవ్రతను గ్రహించిన వైద్యశాఖ మరో 6 అంబులెన్స్‌లను ప్రమాద స్థలానికి చేర్చింది. ప్రమాదంలో 17 మందికి గాను ముగ్గురు అక్కడే మృతిచెందగా మిగతా 14 మందిని కేవలం ఏడు అంబులెన్స్‌ల్లోనే ఆసుపత్రులకు చేర్చారు. వాటిలో సైతం ఆక్సిజన్ లేదంటూ మృతుల బంధువులు ఆదివారం మంత్రి పొన్నంను నిలదీసిన విషయం తెలిసిందే. సకాలానికి ఆక్సిజన్ అందించినా.. కొందరైనా బతికేవారని వారు వాపోయారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో తరలించే సందర్భంలో కనీసం ఆక్సిజన్ మాస్క్ కూడా అందులో లేదని బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలిపి కన్నీరుమున్నీరయ్యారు.

**సుమోటోగా స్వీకరించిన హెచ్ఆర్సీ**

గుల్జార్‌హౌస్ వద్ద శ్రీకృష్ణ పెరల్స్ భవనంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాద ఘటనను తెలంగాణ మానవహక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించింది. ఈ ఘటనలో 17 మంది మృతి చెందారని, భవన భద్రత, విద్యుత్ నిర్వహణ, అగ్ని ప్రమాద నివారణకు సంబంధించి నిబంధనలను పాటించలేదంటూ మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ కేసు నమోదు చేసిందని టీజీహెచ్ఆర్సీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు తెలంగాణ చీఫ్ సెక్రటరీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ డీజీ, ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లు ఈనెల 30వ తేదీలోగా అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక సమర్పించాలని, తదుపరి విచారణ 30న ఉంటుందని పేర్కొన్నారు.

**భిన్న ప్రకటనలతో అయోమయం**

పాతబస్తీ గుల్జార్‌హౌస్ దగ్గర శ్రీకృష్ణ పెరల్స్ జరిగిన భారీ అగ్ని ప్రమాదానికి కారణాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నది. ఈ క్రమంలో వివిధ శాఖలు ప్రమాదానికి గల కారణాలపై విభిన్నవాదనలు వినిపిస్తున్నారు. ఫైర్ విభాగం వారు ఈ అగ్ని ప్రమాదం జరగడానికి షార్ట్ సర్క్యూటే కారణమని ప్రకటించింది. అధికారికంగా విడుదల చేసిన ప్రకటనలో ప్రమాదం షార్ట్ సర్క్యూట్ ద్వారానే జరిగిందని, ఏసీ కంప్రెషర్ పేలిందని తెలిపారు. అయితే విద్యుత్ శాఖ మాత్రం అక్కడ షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేవని చెప్పారు.

ఒకవేళ షార్ట్ సర్క్యూట్ జరిగితే ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫీజులు కాలిపోవాలని, లేదా ఏబీకే కేబుల్స్‌లో అంతరాయం కనిపించాలని అవేవీ లేవని తాము గుర్తించినట్లు ఎస్పీడీసీఎల్ హైదరాబాద్ సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి తెలిపారు. అసలు ఫీడరే ట్రిప్ కాలేదని, పోలీసులు ఉదయం 7.28 గంటలకు ఫోన్ చేసిన తర్వాత తాము విద్యుత్ సరఫరా నిలిపివేశామని చెప్పారు.విద్యుత్ మీటర్ దగ్గర ఫ్యూజ్ పోవడం, ఫీడర్ ట్రిప్ కావడం వంటి సమస్యలు తలెత్తలేదన్నారు. విద్యుత్ మీటర్ బాగానే ఉందని, ఒకవేళ షార్ట్ సర్క్యూట్ జరిగితే మీటర్లు కాలిపోవడం కానీ, ఫీడర్లు ట్రిప్ అవడం కానీ జరుగుతుందని, అలాంటి పరిస్థితులేవి, అగ్ని ప్రమాదం జరిగిన ఇంట్లో తాము గుర్తించలేదని ఎస్ఈ పేర్కొన్నారు. అయితే ఈ రెండు శాఖల ప్రకటనలతో ప్రస్తుతం అయోమయం నెలకొంది. మరోవైపు పోలీసుల దర్యాప్తులో కుటుంబ పరిస్థితులు, వారి మధ్య ఏవైనా గొడవలు ఉన్నాయా.. అసలు టెర్రస్ మీద ఉన్న వ్యక్తులు ఎటు పోయారు. ఈ కోణంలో జరుగుపుతున్నట్లుగా తెలిసింది. కానీ ప్రధానంగా ఇంత పెద్ద ఎత్తున మంటలు రావడానికి అక్రమంగా తీసుకున్న కనెక్షన్ కారణమని, అక్కడ విద్యుత్ వైర్లపై లోడ్ ఎక్కువై మంటలు వచ్చాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులు చేస్తున్న దర్యాప్తులో ఇప్పటికే కుటుంబసభ్యులను విచారించినట్లు తెలిసింది. వారి ద్వారా ప్రమాదానికి ముందురోజు ఏం జరిగింది.. ఆ రోజు ఉదయం మృతుల మొబైల్స్ నుంచి ఎవరెవరికి కాల్స్ చేశారు. అంతకుముందు వాళ్ల కాల్ లిస్ట్ కూడా తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

**అక్రమ కరెంటే కారణమా..?**

ప్రహ్లాద్ ఇంటికి అక్రమ కరెంట్ కనెక్షన్ ఉన్నట్లు అగ్నిమాపక అధికారులు గుర్తించారు. నగల దుకాణం మూసేయగానే హైటెన్షన్ వైర్ నుంచి అక్రమంగా కరెంట్ తీసుకున్నట్లు చెబుతున్నారు. కొక్కేల ద్వారా కరెంట్ వైర్ వేసి హైటెన్షన్ వైర్ల నుంచి కరెంట్ తీసుకునే వారని దర్యాప్తులో ప్రాథమికంగా నిర్ధారించారు. పెద్ద మొత్తంలో లోడ్ పడడం వల్ల మీటర్ వద్ద కరెంట్ ఓల్టేజీలో హెచ్చుతగ్గులు వచ్చి మీటర్ బాక్స్‌లో మంటలు వచ్చాయి. మీటర్ బాక్స్ నుంచి పక్కనే ఉన్న చెక్క షో కేసుకు ముందుగా మంటలు అంటుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మంటల వ్యాప్తి వేగంగా జరిగినట్లు వారు చెప్పారు. షార్ట్ సర్క్యూట్ ఈ ప్రమాదానికి కారణం కాదంటూ మెట్రో సీఈ చక్రపాణి తెలిపారు. కానీ ఓల్టేజీలో వచ్చిన మార్పులతో వచ్చిన స్పార్క్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది.

## ఎడిటోరియల్

# ట్రోలర్లపై చర్యలేవి?

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రితో పాటు ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఆన్‌లైన్ దాడులు మన దేశ డిజిటల్ వాతావరణంలో పెరుగుతున్న ప్రమాదకర ధోరణికి నిదర్శనం. స్వాతి చతుర్వేది తన పుస్తకం 'ఐ యామ్ ఏ ట్రోల్' (నేనొక అంతర్జాల పోకిరిని)లో "భారతదేశంలో సోషల్ మీడియా మితవాద ట్రోలర్స్‌తో నిండిపోయింది. వారు ఆన్‌లైన్‌లో మత విద్వేషాన్ని రెచ్చగొడతారు, జర్నలిస్టులను, ప్రతిపక్ష రాజకీయ నాయకులను దుర్భాషలాడతారు, లైంగికంగా వేధిస్తారు.' అని పేర్కొన్నారు. ఈ విషపూరిత సంస్కృతి గతంలో ప్రముఖులను మాత్రమే లక్ష్యంగా చేసుకునేది. ఇప్పుడు వారి కుటుంబ సభ్యులను, అలాగే జాతీయ విషాద ఘటనల్లో బాధితుల కుటుంబాలను కూడా వదిలిపెట్టకపోవడం గమనార్హం. విదేశాంగ కార్యదర్శిగా ఉన్న విక్రమ్ మిస్రి పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాక్‌ల మధ్య కాల్పుల పర్వం ప్రారంభమైనప్పటి నుండి జరిగిన మీడియా సమావేశాల్లో మరో ఇద్దరు సైనికాధికారులతో కలిసి భారత ప్రభుత్వ వాణిని వినిపించేవారు.

ఈ క్రమంలో భాగంగానే కాల్పుల విరమణ గురించి ప్రకటనను భారత ప్రభుత్వం తరపున ఆయన చేశారు. దీంతో ట్రోలర్స్ ఆయన్ను, ఆయన కుమార్తెను లక్ష్యంగా చేసుకున్నారు. రాయలేని భాషల్లో సోషల్ మీడియాలో దూషించారు. మిస్రి కుమార్తె వ్యక్తిగత వివరాలు బయటపెట్టడంతోపాటు, ఆమె దేశభక్తిని ప్రశ్నించారు. ఈ దాడితో వారు తమ సోషల్ మీడియా ఖాతాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ వేధింపులు అధికారుల కుటుంబాలకూ పరిమితం కాదు. ఉగ్రవాద దాడుల బాధిత కుటుంబాలు, ఇతర బాధితుల కుటుంబాలు కూడా ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులకు గురయ్యాయి. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన లెఫ్టినెంట్ వినరు నర్వాల్ భార్య హిమాంషి నర్వాల్ కూడా ట్రోల్స్ బారిన పడ్డారు.

ఈ సంఘటనలో కాశ్మీరీలను, ముస్లింలను లక్ష్యంగా చేసుకోవద్దని, దాడిచేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరడమే ఆమె చేసిన నేరం! ఉగ్రవాదుల కాల్పుల్లో తండ్రిని కోల్పోయిన ఒక యువతి కాశ్మీర్‌లో తనకు ఇద్దరు సోదరులు లభించారంటూ చేసిన వ్యాఖ్యలు కూడా ట్రోలింగ్‌కు గురయ్యాయి. సమాజం నుండి మద్దతు, సానుభూతి లభించాల్సిన సమయంలో వీరంతా నిందలకు, వేధింపులకు గురికావడం బాధాకరం. గాయకుడు సోనూ నిగమ్, బాలీవుడ్ నటుటు భూమి పెడ్నేకర్, ఆలియా భట్ తదితరులు కూడా తదితరులు కూడా ఇటీవల ట్రోలింగ్ బారిన పడ్డారు.అధికార పార్టీకి చెందిన మంత్రులపైనో, నాయకులపైనో సోషల్ మీడియాలో విమర్శలు పెట్టీ పెట్టగానే రకకరాల కేసులతో చెలరేగిపోయే ప్రభుత్వ యంత్రాంగం ఈ అన్ని సందర్భాల్లోనూ మౌనం వహించడం, నామమాత్రంగా కూడా స్పందించక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ కుమార్తె గతంలో రోహింగ్యా శరణార్థుల కోసం పనిచేయడమే మితవాద ట్రోలర్స్ ఆగ్రహానికి కారణమని చెబుతున్నారు.

ఈ కారణంగానే అత్యున్నత స్థాయి అధికారైనప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కూడా పట్టీపట్టన్నట్లు వ్యవహరిస్తోందన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. అత్యున్నత స్థాయి వ్యక్తులకే ఈ పరిస్థితి తప్పనప్పుడు సామాన్యుల సంగతేమిటన్న ప్రశ్నకు జవాబు లభించడం కష్టం. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2024లో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 66,854 సైబర్ వేధింపుల కేసులు నమోదయ్యాయి. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక కేసు నమోదైనట్లు చెబుతున్నారు.

ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఈ తరహా కేసులు భారీగా పెరిగే అవకాశముందని అంచనా!'ట్రోలర్స్ యాదృచ్ఛిక వ్యక్తులు కారు. వీరిలో చాలామంది వ్యవస్థీకృత డిజిటల్ ఆర్మీలో భాగంగా ఉంటారు. వారి ఆన్‌లైన్ దాడులకు ప్రోత్సాహం, కొందరికి బహుమతులు కూడా లభిస్తాయి," అని చతుర్వేది రాశారు. "ట్రోలింగ్ అనేది ఉద్దేశపూర్వకమైన, వ్యవస్థీకృత చర్య. మౌనంగా ఉండేలా చేయడం, బెదిరించడం, వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడం' వీరి లక్ష్యమని సుదీర్ఘ పరిశోధన తరువాత ఆమె నిర్ధారించారు. ఈ తరహా వైఖరి పౌర హక్కులకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర హాని కలుగ చేస్తుంది. వాటిని రక్షించుకోవడం ప్రజలందరి బాధ్యత. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కఠినచర్యలు తీసుకోవాలి. బాధితులకు, వారి కుటుంబాలకు అండగా నిలవాలి.

# హద్దులు మీరిన సోదరప్రేమ



ఓవైపు మిత్రదేశం, మరో వైపు సోదరదేశం. ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలనే మీమాంస ఎదురైతేసాధారణంగా సోదర దేశానికే ఓటు వేయడం కద్దు. ప్రస్తుతం టర్కీ చేస్తున్నదదే. 'పాకిస్తాన్ నా రెండో ఇల్లు, పాక్ ప్రజలు నా సోదరులు' అంటూ సందర్భం వచ్చిన ప్రతిసారీ తన ప్రేమాభిమానాలను చాటుకునే ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ భారత్ తో నెలకొన్న ప్రస్తుత సంక్షోభ సమయంలో పాకిస్తాన్ వైపే నిలబడటంలో ఆశ్చర్యమేముంది? ఆయన మాటల్లో చెప్పాలంటే భారత్ తమకు మిత్రదేశమైతే, పాకిస్తాన్ సోదరదేశం. భారత్-పాక్ సంక్షోభంలో పశ్చిమాసియాలో ఏ దేశమూ పాకిస్తాన్ వైపు కన్నెత్తి చూడకపోగా, ఒక్క టర్కీ మాత్రమే ఆ దేశంతో అంటకాగడానికి కారణాలు అనేకం.ఇందులో ప్రధానమైనవి దౌత్య, వాణిజ్య సంబంధాలు. భారత్, టర్కీల మధ్య దౌత్య సంబంధాలు 1948లోనే మొదలైనా, ఇన్నేళ్లలో ఇరు దేశాల మధ్య సాన్నిహిత్యం పెరగకపోగా వాణిజ్య బంధం కూడా అంతంతమాత్రంగానే ఉంది. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో టర్కీ అమెరికా పంచన చేరగా, భారత్ మాత్రం అలీన విధానాన్నే నమ్ముకుంది. 1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ టర్కీలో పర్యటించాక, ఇరు దేశాల మధ్య సంబంధాలు కాస్త బలోపేతమైనా, సాన్నిహిత్యం మాత్రం పెరగలేదు. ఎనిమిదేళ్ల క్రితం టర్కీ అధ్యక్షుడు ఎర్డొగాన్ భారత్ లో పర్యటించిన దరిమిలా, 2019లో ప్రధాని మోడీ టర్కీ పర్యటనకు సిద్ధమయ్యారు. కానీ, ఐక్యరాజ్య సమితిలో ఎర్డోగాన్ ప్రసంగం భారత్ కు వ్యతిరేకంగా ఉండటంతో మోడీ తన ఆలోచనను విరమించుకున్నారు.

రెండేళ్ల క్రితం భారీ భూకంపం టర్కీని కుదిపివేసిన సమయంలో భారత్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి 'ఆపరేషన్ దోస్త్' పేరిట ఆ దేశంలో సహాయ, పునరావాస కార్యక్రమాలకు చేయూతనిచ్చింది. ఇందుకు భారత్ లో అప్పటి టర్కీ రాయబారి హర్షం వ్యక్తం చేస్తూ ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలను ఈ ఆపరేషన్ ప్రతిబింబించిందని, స్నేహితులు ఒకరికొకరు సాయం చేసుకోవడం రివాజేనని వ్యాఖ్యానించారు. కానీ రెండింటిలో ఒకదానిని ఎంచుకోవలసి వస్తే మాత్రం టర్కీ ఓటు పాకిస్తాన్ కే. ఎందుకంటే, ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య బంధాలు ఏళ్లతరబడి పెనవేసుకుపోయాయి. ముఖ్యంగా టర్కీనుంచి పాకిస్తాన్ భారీయెత్తున ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఐదేళ్ల క్రితం 1.5 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోలుకు పాక్ ఒప్పందం కుదుర్చుకుంది. అదే ఏడాది మరో 30 యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా ఒప్పందం ఖరారైనా, అమెరికా జోక్యంతో నిలిచిపోయింది.ఇక గతంలో పాకిస్తాన్ కుటర్కీ ఫాల్కన్ జెట్ విమానాలు, క్రూయిజ్ క్షిపణులను విక్రయించడంతోపాటు అగస్టా 90 జలాంతర్గాముల ఆధునీకరణలో చేయూత అందిస్తోంది.

మరోవైపు ఈ రెండు దేశాలూ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ లో సభ్య దేశాలు కావడంతో మతపరంగానూ రెండింటిమధ్య విడదీయరాని బంధం పెనవేసుకుంది. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ సహజంగా భారత్ వ్యతిరేకి. అంతర్జాతీయ వేదికలపై ఆయన కశ్మీర్ విషయంలో దాయాది దేశాన్ని వెనకేసుకు రావడం తెలిసిన విషయమే.

తాజా సంక్షోభంలో ఆయన పహల్గాం సంఘటనను ఖండించకపోగా, పాక్ వాదనకే వత్తాసు పలికారు. పాక్ పై భారత్ దాడి చేస్తుందని గ్రహించిన వెంటనే తమ యుద్ధ నౌకను కరాచీ పోర్టుకు పంపడంతోపాటు ఆయుధ సామగ్రిని విమానంలో పాక్ కు చేరవేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో టర్కీ పంపిన డ్రోన్లనే పాకిస్తాన్ ప్రయోగించినట్లు భారత సైన్యం ధ్రువీకరించింది కూడా. యుద్ధ సమయంలో సోదరదేశానికి అండగా నిలబడటంలో తప్పు లేదు గానీ, ఉగ్రవాదానికి ఆజ్యం పోస్తున్న పాకిస్తాన్ వంటి దేశాన్ని వెనకేసుకురావడం ముమ్మాటికీ సహించరాని విషయం. ఇందుకు ప్రతిగా భారత్ ఆ దేశంతో వాణిజ్య బంధాన్ని తెగతెంపులు చేసుకోవడానికి నిర్ణయించడం ఎంతైనా సముచితం. ప్రభుత్వానికి మద్దతుగా వ్యాపార, వాణిజ్య, విమానయాన సంస్థలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి, 'బ్యాన్ టర్కీ' పేరిట ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువుల విక్రయానికి నిరాకరించడం విశేషం. పర్యాటకం ప్రధాన వనరైన టర్కీకి భారత పర్యాటకుల ద్వారా అధికాదాయం సమకూరుతోంది. గత ఏడాది టర్కీకి వెళ్లిన భారత పర్యాటకుల సంఖ్య మూడు లక్షల పైచిలుకే. ఉగ్రవాదానికి ఊతమిచ్చే ఏ దేశానికైనా దీటుగా జవాబివ్వాలన్న భారత నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే. ఇలాంటి సమయంలో టర్కీకి ప్రత్యామ్నాయంగా మధ్యధరా సముద్ర ప్రాంతంలో గ్రీస్, సైప్రస్ దేశాలతో దౌత్య, వాణిజ్య బంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా భారత్ ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది.

# ఎయిడ్స్ టీకా అందని ద్రాక్షేనా?




ఏయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో-డెఫిసియన్సీ సింద్రోమ్) వ్యాధికి కారణమైన హెచ్‌ఐవి (హూమన్ ఇమ్యూనో వేరస్) వైరస్ బయట పడి 30 ఏండ్లు అయ్యింది. హెచ్‌ఐవి-ఏయిడ్స్కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్‌ఐవి-ఏయిడ్స టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం సత్యదూరంగానే కనిపిస్తున్నది.

హెచ్‌ఐవి-ఏయిడ్స్ నేటికీ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీజిస్తున్నది. నేటికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్‌ఐవి-ఏయిడ్స్ రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విషవలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి.నేడు హెచ్‌ఐవి సోకిన వారికి ఆంటీ-రిట్రో వైరల్ థెరపీ అందుబాటు లో ఉన్నప్పటికీ పూర్తి స్థాయి హెచ్‌ఐవి-ఏయిడ్స టీకా మాత్రం నేటికీ అందుబాటులోకి రాలేదు. హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా ప్రాధాన్యాన్ని గుర్తించిన నాటి అమెరికన్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ చొరవతో 1998 నుంచి ప్రతి ఏట 18 మే రోజున ప్రపంచ ఏయిడ్స టీకా దినం లేదా ప్రపంచ హెచ్‌ఐవి టీకా అవగాహన దినం పాచించుట ఆనవాయితీగా మారింది.

18 మే ఒక ప్రపంచ ఏయిడ్స్ టీకా దినమా కాదు, హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా రూపొందించడానికి మరోసారి పునరంకితం కావలసిన సందర్భమనివతెలుసుకోవాలి. హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా సుసాధ్యం కావడానికి పరిశోధకులు, వైద్య వృత్తి నిపుణులు, క్లినికల్ రడపరీక్షల విభాగాలు, పౌర సమాజం సమైక్యంగా నిలువవలసిన అవసరాన్ని గుర్తు చేస్తున్న ప్రపంచ ఏయిడ్స టీకా దినం మన సహకారాన్ని కోరుతున్నది.నేటికీ హెచ్‌ఐవి-ఏయిడ్స్ రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్సియా, పార్కిన్సన్, అస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు, ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి.

హెచ్‌ఐవి-ఏయిడ్స్కు టీకాను రూపొందించడానికి ప్రధాన అడ్డుగా నిలుస్తున్నది హెచ్‌ఐవి వైరస్ త్వరగా మ్యుటేషన్ కావడమనే లక్షణమే అని గమనించాలి.

అయినప్పటికీ ఎంఆర్ఎన్ఏ, బిఎన్ఏబిఎస్, మెసాయిక్, విఆర్సి01, ఎఎంపి ట్రయల్స్ లాంటి పద్ధతుల ద్వారా హెచ్‌ఐవి-ఏయిడ్స ఆరోగ్య సమస్యకు టీకాలను రూపొందించా ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. హెచ్‌ఐవి-ఏయిడ్స టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి.

శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, హెచ్‌ఐవి-ఏయిడ్స్ పట్ల నెలకొన్న అపోహలను రూపు మాపడం, రోగులకు భరోసా కల్పించడం, హెచ్‌ఐవి-ఏయిడ్స పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి. హెచ్‌ఐవి-ఏయిడ్స్కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు లేదా టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం ఇవ్వడం జరుగుతోంది.

నేడు శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు, క్లనికల్ పరీక్షల విభాగాలకు సవాళుగా నిలుస్తున్న హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా కలలు త్వరలోనే సుసాధ్యం కావాలని, హెచ్‌ఐవి-ఏయిడ్స మరణాలు లేని ప్రపంచం రావాలని కోరుకుందాం, మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్‌ఐవిని అడ్డుకొని, ఏయిడ్స్కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం. హెచ్‌ఐవి-ఎయిడ్స్‌కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్‌ఐవి-ఎయిడ్స టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం వాస్తవ రూపం దాల్చడం లేదు. నేటికీ ఇదొక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీడిస్తున్నది.


ఇవాల్టికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్‌ఐవి-ఎయిడ్స రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విష వలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి. నేటికీ హెచ్‌ఐవి-ఎయిడ్స రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్షియా, పార్కిన్సన్, ఆస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు. ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి. హెచ్‌ఐవి-ఎయిడ్స టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి. శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, వ్యాధి పట్ల నెలకొన్న అపోహలను రూపుమాపడం, రోగులకు భరోసా కల్పించడం, పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి.

హెచ్‌ఐవి-ఎయిడ్స్‌కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు, టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం జరుగుతోంది. మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్‌ఐవిని అడ్డుకొని, ఎయిడ్స్‌కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం.

# నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతి!







భారతీయులు నేపాల్ వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. కేవలం పాస్ పోర్టు ఉంటే చాలు. హైదరాబాద్ నుంచి నేపాల్ రాజధాని కాట్మండుకు విమానంలో వెళ్లాలంటే టికెట్ ధరలు రూ.10,000 నుంచి ఉన్నాయి. మూడు నెలల ముందు అయితే రూ.6,000 లభించే అవకాశం ఉంటుంది. బెంగళూరు, చెన్నై నగరాల నుంచి కూడా ఇంచుమించు ఇవే ధరలు ఉన్నాయి. నేపాల్ పొరుగునే ఉన్న దేశం కనుక రోడ్డు, రైలు మార్గం ద్వారానూ నేపాల్ సరిహద్దుకు చేరుకుని పర్యటన ప్రారంభించవచ్చు. ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్ పూర్ వరకు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. రైలు చార్జీ స్లీపర్ లో వెళ్లేందుకు సుమారు 500 రూపాయలుగా ఉంది. (ఈ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని గమనించగలరు.) గోరఖ్ పూర్ లో దిగి కారు లేదా జీప్ లేదా బస్సులో నేపాల్ సరిహద్దు ప్రాంతమైన సునౌలి వరకు వెళ్లాలి. ఇందుకు సుమారు 3 గంటల సమయం పడుతుంది.

సరిహద్దు దాటి నేపాల్ లోకి ప్రవేశించిన తర్వాత తిరిగి జీపు మాట్లాడుకుని కాట్మండు చేరుకోవచ్చు. బస్సులు కూడా అందుబాటులో ఉంటాయి. బస్సులో ప్రయాణానికి 9 నుంచి 12 గంటల సమయం పడుతుంది. చార్జీ 150 రూపాయల నుంచి 250 రూపాయల వరకు ఉంటుంది. వారణాసి నుంచి కూడా వెళ్లవచ్చు. రైల్లో వారణాసి చేరుకుంటే... అక్కడి నుంచి తిరిగి సునౌలికి చేరుకోవాలి. అక్కడి నుంచి నేపాల్ లోకి ప్రవేశించి కాట్మండుకు వెళ్లవచ్చు.

**ధరలు తక్కువే**

నేపాలీ రూపీ విలువ భారతీయ కరెన్సీతో పోలిస్తే 62 పైసలతో సమానం. ఒక రోజు విడిదికి 400 రూపాయల స్థాయి నుంచి హోటల్స్ ఉన్నాయి. మంచి హోటల్లో బస చేయాలంటే 800 రూపాయల వ్యయం చేయాల్సి ఉంటుంది. నేపాల్లో ఖాట్మండు మినహా మిగిలిన ప్రాంతాల్లో 500 రూపాయల నోట్లు మార్పిడి చాలా కష్టం. పర్యటనకు ఖర్చయ్యే మొత్తాన్ని నేపాలీ రూపాయల్లోకి మార్చుకోవాలి. అందులోనూ 10, 20, 50 రూపాయల నోట్ల రూపంలోనే దగ్గర ఉంచుకోవడం నయం. బస్సుల్లో నిలబడేందుకు కూడా చోటు ఉండదు కనుక ట్యాక్సీలను మాట్లాడుకోక తప్పదు. ట్యాక్సీల్లో ప్రారంభ చార్జీ 200 నేపాలీ రూపాయలు ఉంటుంది. ఆ తర్వాత ప్రతి కిలోమీటర్ కు 45 రూపాయలు వసూలు చేస్తారు. ఒక రోజు పర్యటనకు గాను సుమారు 2 వేల నుంచి రెండున్నర వేల రూపాయల ఖర్చు అవుతుందని ఒక అంచనా. భోజనం ధర సుమారు 150 రూపాయలు. వాటర్ బాటిల్ 30 రూపాయలు.

**టూర్ ప్యాకేజీలు**

థామస్ కుక్ నాలుగు రోజుల కాట్మండు పర్యటన ప్యాకేజీని 15 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను, విమానయానం, అల్పాహారం, హోటల్లో బస, సైట్ సీయింగ్ సదుపాయాలు కల్పిస్తారు. యాత్రా సంస్థ డాజ్లింగ్ నేపాల్ పేరుతో ఏడు రోజుల టూర్ ప్యాక్ ను 37 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను విమానం లేదా రైలు ప్రయాణ చార్జీలను పర్యాటకులు స్వయంగా భరించాల్సి ఉంటుంది. విమానాశ్రయం నుంచి తీసుకెళ్లి హోటల్లో బస, సందర్శక క్షేత్రాలను చూపించడం, బ్రేక్ ఫాస్ట్, డిన్నర్ వసతులకే ప్యాకేజీ పరిమితం. కాట్మండులో మూడు రాత్రులు, ఫొఖారాలో రెండు, చిత్వాన్ లో ఒక రాత్రి విడిది ఉంటుంది.

**నేపాల్లో చూడాల్సినవి...**

పరమశివుడు స్వయంభువుగా కొలువైన ఉన్నదే పశుపతినాథ్ దేవాలయం. కాట్మాండులో బాగ్మతీ నదీ తీరంలో ఉన్న ఈ ఆలయంలోకి హిందువులకు మాత్రమే ప్రవేశం. సీతాదేవి జన్మస్థానంగా చెప్పబడే జానక్ పూర్ సందర్శన కూడా పర్యటనలో భాగం చేసుకోవాలి. దీనికి మిథిలానగరమనే పేరు కూడా ఉంది. జనకమహారాజుకు సీతాదేవి భూమిలో ఓ పెట్టెలో లభించినది ఇక్కడేనన్నది ఓ నమ్మకం. గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు (జైన మతస్థుల చివరి తీర్థంకరుడు), కూడా జానక్ పూర్ లో నివసించినట్టు చరిత్ర. ఇక్కడి రాజప్రాసాదంలో జానకీదేవి మందిరాన్ని కూడా చూడవచ్చు.


ఫెవా తాల్ సరస్సు పక్కనే ఉన్న ఫొఖారా పట్టణం ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. నాటు పడవలో విహరిస్తూ అన్నపూర్ణ పర్వత శిఖరాల అందాలను చూడడం వాహ్వా అనిపిస్తుంది. కాట్మాండ్ కు సమీపంలోని నాగర్ కోట్ కూడా ప్రముఖ పర్యాటక ప్రాంతం. వేడిగా, తియ్యగా, మసాలాతో కూడిన చియా పానీయాన్ని ఒక్కసారైనా రుచిచూడాల్సిందే. ఇది నేపాల్ జాతీయ పానీయం.

ఎవరెస్ట్ (8,848 మీటర్లు), కాంచన్ జంగ (8,586 మీటర్లు), లోట్సే (8,516 మీటర్లు), మకాలు (8,485 మీటర్లు), చోఓయు(8,201 మీటర్లు), దౌలగిరి (8,167 మీటర్లు), మనస్లు (8,163), అన్నపూర్ణ (8,109 మీటర్లు) వంటి అత్యంత ఎత్తయిన పర్వత శిఖరాలు ఇక్కడ ఉన్నాయి. వీటిని చూసి వచ్చేందుకు అనువుగా రవాణా వసతులు కూడా ఉన్నాయి.

10 రోజుల అన్నపూర్ణ శాంక్చురీ ట్రెక్ ఇక్కడ పాప్యులర్. సెప్టెంబర్, నవంబర్ మాసాల్లో, మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఇక్కడ ట్రెకింగ్ కు అనుకూలం. ట్రెక్కింగ్ అంటే దూరంగా జరిగే వారు కూడా ఒకసారి నాగర్ కోట్ ను సందర్శిస్తే పర్వతారోహణ చేయాలని ఉబలాటపడతారు. అలాగే, నేపాలీ రాజ కుటుంబం లోగడ నివసించిన దర్బార్ స్క్వేర్ ప్రస్తుతం సందర్శకులకు అందుబాటులో ఉంది. 2008 వరకు నేపాల్ రాచరిక పాలనలో ఉంది. నారాయణ్ హితి ప్యాలస్ దీనికి కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం ఇది మ్యూజియంగా సందర్శకులకు కనువిందు చేస్తోంది. తెల్లటి వర్ణంలో ఉండే బౌద్ధనాథ్ స్థూపం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాకెక్కింది. దీనితోపాటు స్వయంభునాథ్ స్తూపం బౌద్ధులకు సంబంధించి ప్రముఖ ప్రదేశంగా ఉంది. స్వయంబునాథ్ స్థూపాన్ని 20 కిలోల బంగారం తొడుగుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కాట్మండుకు పది కిలోమీటర్ల దూరంలో భక్తపూర్ ఉంది. 1702 కాలం నాటి పొడవైన న్యాటపోల ఆలయాన్ని ఇక్కడ చూడవచ్చు. దర్బార్ స్క్వేర్, రాయల్ ప్యాలస్, ఆర్ట్ గ్యాలరీ తదితర విశేషాలు కూడా ఉన్నాయి. ఇక అధిక సంఖ్యలో ఆలయాలతో కూడిన పఠాన్ ప్రాంతం కూడా సందర్శనీయ స్థలాల్లో ఒకటి. 1,700 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న లాంగ్ టాంగ్ నేషనల్ పార్క్ పర్యాటకులు చూడతగినది. ఎత్తయిన పర్వత ప్రాంతంలో మంచు, జలపాతాలు, వృక్షాలతో చూడచక్కగా ఉంటుంది. మొత్తానికి నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతిగా మిగులుతుంది.

**ప్రపంచంలో ఎత్తయిన (8వేల మీటర్లు దాటిన) పది పర్వత శిఖరాల్లో ఎనిమిది నేపాల్ భూభాగంలోనే ఉన్నాయి. దీంతో పర్వతారోహకులకు ప్రియమైన దేశంగా నేపాల్ మారిపోయింది. యావత్ దేశం పర్వత ప్రాంతం కావడంతో పర్యాటకులు భారీగానే నేపాల్ సందర్శనకు వెళుతుంటారు. పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయమే ఈ దేశానికి కీలకం. హిందూ, బౌద్ధ వారసత్వ విశేషాలతో భారత్, చైనా మధ్యలో ఉన్న ఈ చిన్ని దేశాన్ని సందర్శించాలంటే...**









# పర్యాటకులకు సియాచిన్ గ్లేసియర్ స్వాగతం



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్న యుద్ధ క్షేత్రం సియాచిన్ గ్లేసియర్. లడఖ్ లో సుందరమైన ప్రదేశమైన సియాచిన్ క్షేత్రంకు పర్యాటకులను అనుమతించనున్నారు.

సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి కుమార్ పోస్ట్ వరకు ఉన్న ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరువనున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. లడఖ్ పర్యాటక రంగం అభివృద్ధికి ఎక్కువ అవకాశముంది. లడఖ్ కు వివిధ ప్రాంతాలతో ఉన్న కనెక్టివిటీ వల్ల పెద్ద సంఖ్యలో పర్యాటకులు లడఖ్ కు వచ్చే అవకాశాలున్నాయని రాజ్ నాథ్ ట్వీట్ చేశారు. చైనా, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం సియాచిన్ గ్లేసియర్.

రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న ప్రాంతం కావడంతో ఇక్కడికి సాధారణ ప్రజలు వెళ్లే అనుమతి లేదు. ఇప్పటిరకు సైన్యానికి కావాల్సిన సామాగ్రిని చేరవేసేందుకు ఎంపిక చేయబడ్డ కొందరు కూలీలు, కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సాధారణ పౌరులు కూడా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# క్రీడలు

## ప్యాడ్లర్లకు నిరాశ




దోహా: టేబుల్ టెన్నిస్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో భాగంగా మూడోరోజు జరిగిన డబుల్స్ విభాగాల్లో భారత్‌కు నిరాశే ఎదురైంది. పురుషుల డబుల్స్‌లో మానవ్ టక్కర్-మనుష్ షా.. 1-3 (5-11, 9-11, 11-8, 5-11)తో డంగ్-బెనెడిక్ట్ (జర్మనీ) చేతిలో ఓటమి పాలయ్యారు. మహిళల డబుల్స్‌లో సుతీర్థ-ఐహిక ద్వయం 0-3తో (1-11, 11-13, 7-11)తో కౌఫ్‌మన్-షన్ (జర్మనీ) చేతిలో ఓడారు. కానీ మరో డబుల్స్ పోరులో దియా-యశస్వీ 3-1 (6-11, 11-6, 11-6, 11-9)తో జెంగ్ జియాన్, సెర్ లిన్ క్వియాన్ (సింగపూర్)ను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించారు. పురుషుల సింగిల్స్‌లో మనుష్ 0-4తో ఫెలిక్స్ (ఫ్రాన్స్) చేతిలో ఓడిపోయాడు.

## హైదరాబాద్ చేతిలో భారీ ఓటమి..

# ప్లేఆఫ్స్ రేసు నుంచి లక్నో ఔట్

- ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమణ
- రాణించిన అభిషేక్, క్లాసెన్

**లక్నో:** ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసు నుంచి లక్నో సూపర్ జెయింట్స్ అధికారికంగా నిష్క్రమించింది. సోమవారం మ్యాచ్‌లో లక్నో 6 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) చేతిలో ఓటమిపాలైంది. తొలుత లక్నో.. ప్రత్యర్థి హైదరాబాద్ ఎదుట 206 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓపెనర్లు మార్ష్ (39 బంతుల్లో 65, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), మార్క్రమ్ (38 బంతుల్లో 61, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) వీరవిహారానికి తోడు నికోపూరన్ (26 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులతో 20 ఓవర్లలో లక్నో 205/7 స్కోరు చేసింది. ఆరంభంలో తేలిపోయిన సన్‌రైజర్స్ బౌలర్లు.. లక్నో ఓపెనర్ల నిష్క్రమణతో ఆఖర్లో ఫర్వాలేదనిపించారు. భారీ ఛేదనలో హైదరాబాద్ 18.2 ఓవర్లలో 206/4 స్కోరు చేసింది. అభిషేక్ శర్మ (20 బంతుల్లో 59, 4 ఫోర్లు, 6 సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో హైదరాబాద్ విజయంలో కీలకమయ్యాడు.

**ఓపెనర్ల జోరు...**

ఈ సీజన్‌లో భీకరమైన ఫామ్‌లో ఉన్న లక్నో ఓపెనింగ్ జోడీ మార్ష్, మార్క్రమ్ ఆరంభం నుంచే హైదరాబాద్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. కమిన్స్ తొలి ఓవర్‌లోనే బౌండరీతో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన మార్ష్.. సిక్సర్లు, బౌండరీలతో చెలరేగి ఆడాడు. ఈ ద్వయం ఓవర్‌కు సిక్స్, బౌండరీకి తగ్గకుండా బాదడంతో పవర్ ప్లేలోనే ఆ జట్టు 69/0గా నిలిచింది. దూబే 8వ ఓవర్లో బౌండరీతో పాటు ఆఖరి బంతికి సింగిల్ తీసిన మార్ష్..

28 బంతుల్లో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. దూకుడుగా ఆడే క్రమంలో అతడు.. దూబే 11వ ఓవర్లో మలింగకు క్యాచ్ ఇవ్వడంతో 115 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. నితీశ్ రెడ్డి ఓవర్లో సింగిల్ తీసి యాభై పరుగుల మైలురాయిని దాటిన మార్క్రమ్‌ను హర్షల్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. బదోని (3), సమద్ (3) విఫలమైనా ఆఖర్లో పూరన్ మెరుపులతో లక్నో భారీ స్కోరు చేసింది.

**అభిషేక్ దూకుడు...**

ఛేదనలో సన్‌రైజర్స్ 17 పరుగుల వద్దే తొలి వికెట్ కోల్పోయినా అభిషేక్.. ఇషాన్ కిషన్ అండగా చెలరేగి ఆడాడు. ఆకాశ్ దీప్ ఓవర్లో 4, 6తో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన అతడు.. అవేశ్ ఓవర్లో రెండు బౌండరీలు బాదిన అభిషేక్.. బిష్ణోయ్ 7వ ఓవర్లో నాలుగు భారీ సిక్సర్లతో 18 బంతుల్లోనే ఈ సీజన్‌లో మరో హాఫ్ సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే దూకుడుగా ఆడే క్రమంలో దిగ్వేశ్ బౌలింగ్‌లో అభిషేక్ ఔటైనా..క్లాసెన్(47), కమిందు మెండిస్(32 రిటైర్డ్ హర్ట్) గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు.



**సంక్షిప్త స్కోర్లు...**

లక్నో: 20 ఓవర్లలో 205/7 (మార్ష్ 65, మార్క్రమ్ 61, మలింగ 2/28, నితీశ్ 1/28), హైదరాబాద్: 18.2 ఓవర్లలో 206/4(అభిషేక్ 59, క్లాసెన్ 47, దిగ్వేశ్ 2/37, రూర్కీ 1/31)

## కొత్త ఇన్నింగ్స్‌కి సిద్ధమవుతున్న పీసీ



గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా ప్రస్తుతం హాలీవుడ్ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇటీవలే ఈ అమ్మడు తెలుగులో రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న సినిమాకు ఓకే చెప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా కాకుండా మరే ఇండియన్ మూవీస్‌లోనూ ఈ అమ్మడు నటించడం లేదు. హాలీవుడ్‌లో ఈమె సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తుంది. ముఖ్యంగా ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ వెబ్ సిరీస్ సిటాడెల్‌కి మంచి స్పందన వచ్చింది. దాంతో ప్రియాంక చోప్రా మరిన్ని వెబ్ సిరీస్‌లను చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రియాంక చోప్రా దారిలోనే ఆమె కజిన్ పరిణీతి చోప్రా (పీసీ) సైతం వెబ్ కంటెంట్‌లో అరంగేట్రంకి సిద్ధం అవుతుంది. థియేట్రికల్ రిలీజ్‌ను స్కిప్ చేసిన మేకర్స్ నేరుగా ఓటీటీ ద్వారా చంకీలా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ఇంతియాజ్ అలీ దర్శకత్వంలో వచ్చిన అమర్ సింగ్ చంకీలా సినిమా నెట్ ఫ్లిక్స్‌లో సెన్సేషల్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ముందు ముందు మరిన్ని వెబ్ కంటెంట్‌లో నటించాలనే ఉద్దేశంతో పరిణీతి చోప్రా ఉందని తెలుస్తోంది. అందుకే ఇటీవల సోను రజ్దాన్, జెన్నిఫర్ వింగెట్‌లతో ఒక మిస్టరీ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లో నటించేందుకు సిద్ధం అయింది. పరిణీతి చోప్రా బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయింది. ఈమెతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మలు టాప్ స్టార్ హీరోయిన్స్‌గా పేరు దక్కించుకున్నారు. కానీ ఈమెకు మాత్రం ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. స్టార్ హీరోయిన్‌లతో పోటీలో ఈమె వెనుక పడింది. పెద్ద సినిమాల్లో ఈమెకు ఆఫర్లు దక్కలేదు. చేసిన సినిమాలు కొన్ని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోలేదు. దాంతో అమర్ సింగ్ చంకీలా ప్రాజెక్ట్‌తో ఓటీటీలో అడుగు పెట్టింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు ఓటీటీలో మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. అందుకే వెండి తెరపై దక్కని గుర్తింపును ఓటీటీ ద్వారా ఈ అమ్మడు దక్కించుకునే ప్రయత్నాలు చేస్తుంది. అమర్ సింగ్ చంకీలా సినిమాతో వచ్చిన ఓటీటీ గుర్తింపును సద్వినియోగం చేసుకోవడం కోసం వెంటనే వెబ్ సిరీస్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మిస్టరీ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లో పరిణీతి చోప్రాతో పాటు హర్లీన్ సేథి, తాహిర్ రాజ్ భాసిన్, అనుప్ సోని, సుమీత్ వ్యాస్, చైతన్య చౌదరి వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ వెబ్ సిరీస్‌పై పరిణీతి చాలా ఆశలు పెట్టుకుంది. వెబ్ సిరీస్‌లు, వెబ్ మూవీస్‌తో ఆకట్టుకుని ఆ తర్వాత తిరిగి సినిమాల్లో నటించి వెండి తెరపై స్టార్‌డం దక్కించుకోవాలని ఈ అమ్మడు ఆశ పడుతోంది. మరి పరిణీతి చోప్రా కొత్త ఇన్నింగ్స్ ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

## రుక్మిణిని ఆపడం

# కష్టమే ఇక..!



కన్నడ భామలకు తెలుగులో సూపర్ ఫాలోయింగ్ ఉంటుంది. ప్రస్తుతం నేషనల్ మొత్తం షేక్ చేస్తున్న రష్మిక మందన్న కూడా కన్నడ పరిశ్రమ నుంచి వచ్చి టాలీవుడ్ లో పాపులర్ అయ్యాకే పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకుంది. రష్మిక దారిలోనే మరికొంతమంది హీరోయిన్స్ టాలీవుడ్ బాట పడుతున్నారు. అందులో తన క్యూట్ లుక్స్ తో ఆల్రెడీ తెలుగు ఆడియన్స్ మనసులు కాజేసిన రుక్మిణి వసంత్ కూడా ఉంది. కన్నడలో సప్త సాగర దాచె ఎల్లో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమా తెలుగు వెర్షన్ సప్త సాగరాలు దాటితో మెస్మరైజ్ చేసింది.

ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా రుక్మిణికి మాత్రం మంచి పాపులారిటీ వచ్చింది. ఐతే అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ గ్రాండ్ గా ప్లాన్ చేస్తుండగా సైలెంట్ గా నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే అది ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఇక లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని టాక్. ఎన్టీఆర్ నీల్ సినిమాకు రుక్మిణి దాదాపు కన్ ఫర్మ్ అన్నట్టే లెక్క. ఐతే అమ్మడు ఆ సినిమా చేస్తే మాత్రం తప్పకుండా నెక్స్ట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనేలా ఉంటుందని చెప్పొచ్చు. రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ చెయిర్ మీదే కన్నేసినట్టు తెలుస్తుంది. తారక్ తో ఛాన్స్ అది కూడా ప్రశాంత్ నీల్ సినిమా కాబట్టి సినిమా ఎలా లేదన్నా అదరగొట్టేస్తుందని చెప్పొచ్చు. ఐతే ఈ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం రుక్మిణి కోసం తెలుగు దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది.

ఎన్టీఆర్ సినిమా పూర్తయ్యే దాకా వేరే సినిమా చేసే ఛాన్స్ లేదు. అందుకే రుక్మిణి మరో సినిమా సైన్ చేయలేదని తెలుస్తుంది. ఐతే తారక్ సినిమా పూర్తై రిలీజ్ అయితే మాత్రం రుక్మిణిని ఆపడం ఎవరి వల్లా కాదనిపించేలా క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఆల్రెడీ యూత్ అంతా అమ్మడి మాయలో పడిపోగా ఎన్టీఆర్ సినిమాతో టాప్ రేంజ్ కి వెళ్లబోతుంది. సో టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చినట్టే అని సౌండ్ చేయాల్సిందే అని చెప్పొచ్చు.

# రజినీకాంత్ కూలీ టీజర్ అప్డేట్

తమిళనాడు తో పాటూ తెలుగు రాష్ట్రాల్లో కూడా సూపర్ స్టార్ రజినీకాంత్ కు నెక్స్ట్ లెవెల్ క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. జైలర్ సినిమాతో మంచి బ్లాక్ బస్టర్ అందుకుని సాలిడ్ కం బ్యాక్ ఇచ్చిన రజినీకాంత్ రీసెంట్ గానే ఆ సినిమాకు సీక్వెల్ ను అనౌన్స్ చేశాడు. జైలర్ తర్వాత వేట్టయాన్ మూవీతో మరో సక్సెస్ అందుకుని మంచి ఫామ్ లో ఉన్నాడు రజినీ. ఇక అసలు విషయానికొస్తే ప్రస్తుతం రజనీకాంత్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో కూలీ కూడా ఒకటి. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ కు సంబంధం లేకుండా తెరకెక్కుతున్న ఈ సినిమా స్టాండ్ ఎలోన్ ఫిల్మ్ గా రూపొందుతుంది.

వర్గాల సమాచారం ప్రకారం, చిత్ర యూనిట్ కూలీ టీజర్ ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుందట. ఇప్పటికే టీజర్ ను లాక్ చేశారని, మరో రెండు వారాల్లో టీజర్ రిలీజ్ కానుందని, టీజర్ తో పాటూ రిలీజ్ డేట్ ను కూడా ఫిక్స్ చేసి, ఆ రోజే అనౌన్స్ చేయనున్నట్టు తెలుస్తోంది. టీజర్ కట్ ను చూసి రజినీకాంత్ మరియు టీమ్ చాలా హ్యాపీగా ఫీలయ్యారంటున్నారు. మార్చి 14న డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ కూలీ నుంచి ఏదైనా విజువల్ కంటెంట్ ను రిలీజ్ చేయాలనే ఆలోచనతో టీజర్ ను రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే షూటింగ్ పూర్తి చేసుకుని గుమ్మడికాయ కొట్టడానికి రెడీ అవుతుంది. పూజా హెగ్డే ఈ సినిమాలో రజినీ సరసన స్పెషల్ సాంగ్ చేయనుండగా, ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాలో నాగార్జునతో పాటూ



ఉపేంద్ర, సత్యరాజ్, శృతి హాసన్ తో పాటూ బాలీవుడ్ స్టార్ హీరో ఆమీర్ ఖాన్ కూడా క్యామియో చేయనున్నాడని అంటున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 20-5-2025






# వైష్ణవి చారిటబుల్ ట్రస్టు అధినేత మంత్రి సునీల్ అంత్యక్రియలు

**నేడు అంబర్ పేట స్మశాన వాటికలో నిర్వహణ అన్న రామకృష్ణారావు**

**బండ్లగూడ స్వగృహం నుండి ఉదయం 11 గంటలకు ఆరంభం**

చెన్నూరి అన్వేషి , ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త



వైష్ణవి చారిటబుల్ ట్రస్టు అధినేత, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్రకోశాధికారి మంత్రి సునీల్ అంత్యక్రియలు బండ్లగూడ ఆయన స్వగృహంలోఉదయం 11 గంటలకు ప్రారంభించబడి అంబర్ పేట స్మశాన వాటికలో నిర్వహించబడతాయని అమెరికానుండి వచ్చిన సునీల్ సోదరుడు మంత్రి రామకృష్ణారావు నీలగిరి వార్త ప్రత్యేక ప్రతినిధికి తెలియజేశారు.

సునీల్ గత శనివారం రాత్రి గుండె పోటుతో మరణించిన విశయం సేవా ట్రస్టు కార్యవర్గ సభ్యులు, పలు బ్రాహ్మణ సంఘాల సభ్యులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శిశించిన విశయం తెలిసిందే!

నేడు మంగళవారం జరిగే అంతిమ క్రియల్లో,అంతిమయాత్రలో వైష్ణవి ఛారిటబుల్ ట్రస్టు కార్యవర్గసభ్యులు బ్రాహ్మణ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి సునీల్ ఆత్మశాంతికి భగవంతుణ్ణి ప్రార్ధించే కార్యక్రమంలో పాల్గొనాలని అద్యక్షుడు పోచంపల్లి రమణారావు ఒక పత్రికాప్రకటనలో కోరారు.

# రోడ్డు గుంతల మయం

**ద్విచక్ర వాహనదారుడు కి గాయాలు**

**డిండి ప్రధాన రహదారిపై కంకర తేలి గుంతలు**

**తరచుగా రోడ్డు ప్రమాదాలు**

**గాయాల పాలవుతున్న ప్రజలు**

**తూతూ మంత్రంగా గుంతలు పూడ్చి చేతులు దులుపుతున్న అధికారులు**

**శ్రీ సాయి ఫంక్షన్ హాల్ ఎదురుగా ప్రమాదకరంగా రోడ్డు**

**గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటున్న ప్రజలు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్ ఎదురుగా ప్రధాన రహదారి గుంతలు ఏర్పడడంతో సోమవారం ఓ ద్విచక్ర వాహన దారుడు ఎదురుగా ఉన్న గుంతలో బైక్ అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టి గుంతలు కూర్చాలని పట్టణ ప్రజలు అంటున్నారు.

# మానవత్వాన్ని చాటి క్యాన్సర్ పేషెంట్లకు కురులు బహుకరణ

**ఆదర్శంగా నిలిచిన మహిళ**

**స్కేలు పొడవు కురులు బహూకరణ**

**ఆత్మస్థైర్యంతో క్యాన్సర్ని**

**అధిగమించవచ్చు అంటున్న ఈ మహిళ**



దేవరకొండ నీలగిరి వార్త

మహిళలకు కురులు అంటే అమితమైన ప్రేమ, కురులను బంగారంలా చూసుకుంటూ మురిసి పోతారు. కురులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఎప్పటికప్పుడు వాటిని పొడువాటిగా పెరిగేందుకు ఆసక్తి చూపే మహిళలు అలాంటి కురులను మానవత్వంతో క్యాన్సర్ పేషెంట్ల కోసం బహుకరించి పలువురి ప్రశంసలను అందుకుంటుంది దేవరకొండ పట్టణానికి చెందిన మహిళ చేరిపల్లి రమ్య . దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాం డెంట్ చెరుపల్లి రాజేష్ సతీమణి హెచ్ఎం చేరుపల్లి రమ్య తనకున్న కురులను హైదరా బాదులోని ఓ సంస్థకు స్కేలు పొడవాటి కురు లను సోమవారం బహకరించింది. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రాణాంతకమైన క్యాన్సర్ సోకిన మహిళలకు కురులు ఊడిపోతాయని తెలుసుకున్న ఆమె తనవంతుగా వారికి అందించాలనే సంకల్పంతో మొట్టమొదటిసారిగా కురు లను అందించి అందరి ప్రశంసలను అందుకుంది. నేటి సమాజంలో మానవత్వ విలువలు రోజు రోజుకు దిగజారిపోతున్న సమయంలో ఆమె తను ఎంతగానో ప్రేమించే కురులను అందించి ఆదర్శంగా నిలిచింది. మరింత మంది ముందుకు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపింది.

# వేములపల్లి ఎస్సీ కాలనీ నాంచారమ్మ బజార్లో లో వోల్టేజ్ కరెంట్

**కనీసం ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి,సెల్ ఫోన్ కూడా చార్జింగ్ కానీ దుస్థితి**

**కాలనీవాసులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు**

నీలగిరి వార్త/ మే 19/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్



వేములపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ నాంచారమ్మ బజార్లో లో వోల్టేజ్ వస్తున్న కరెంటు కనీసం ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి లైట్లు గుడ్డిగా వెలుగుతున్నాయి సదరు అధికారులకు ఎన్నోసార్లు విన్నవించడం జరిగింది. అధికారులు ఒకరోజు వచ్చి కరెంటు ఎంత వస్తుందో చెక్ చేసుకుని వెళ్ళిపోయారు కానీ దానిపై చర్య తీసుకోలేదు గ ఎవరు కూడా ఆ సమస్యని పట్టించుకోవట్లేదు దయచేసి మా సమస్యను పరిష్కరించగలరని అధికారులని కాలనీ వాసులను వేడు కుంటున్నారు. లైన్మెన్ కి గత 20 రోజుల కిందనే కాలనీవాసులు చెప్పడం జరిగింది కనీసం దానిమీద యాక్షన్ కూడా తీసుకోలే సింగిల్ ఫేస్ కరెంటు ఎంత వస్తుందో కూడా ఆయనకు అవగాహన రావట్లేదని కాలనీవాసులు వాపోతున్నారు మినిమం 200 వోల్టేజ్ రావాలి కనీసం సింగిల్ ఫేస్ ఓల్డ్ ఏజ్ 160 వోల్టేజ్ వస్తుంది ఎన్నిసార్లు చెప్పినా లైన్మెన్ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వెళ్లబుచ్చుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి లో వోల్టేజ్ కరెంటును సరిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# త్రివర్ణమయమైన ఓరుగల్లు

**ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ మహా ర్యాలీ**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఉగ్రవాద మూకల మదిలో అలజడి సృష్టించేలా, నగర నడిబొడ్డున కళకళలాడిన ఓరుగల్లు, భరతమాత కు జేజేలు కొడుతున్న జనసంద్రపు అలల నడుమ ఉప్పొంగిన దేశభక్తి, జాతీయవాదం. వరంగల్ వాసుల అడుగు చప్పుడుతో దద్దరిల్లిన ఉగ్రవాదం! కాలిపై కలిపి సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ తిరంగా యాత్ర లో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్లు, రక్షణా రంగంలో పనిచేసిన నిపుణులు, విద్యార్థినీ - విద్యార్థులు, కుల - మత - ప్రాంత - భాష - వయో భేషజాల తో సంబంధం లేకుండా ప్రజలందరూ భుజం భుజం కలిపి ఈ తిరంగా యాత్రను ఘనాతి ఘనవిజయం చేయడం జరిగింది.




ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టి, పాకిస్తాన్ దాడిని తిప్పి కొట్టి, తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారత దేశ క్షేమం కోసం, భారతీయుల రక్షణ కోసం పోరాడిన వీర సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వందే మాతరం అంటూ తల్లి భారతి పాదాలను ముద్దాడిన వరంగల్ వాసులు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. మోడీ సర్కార్ పాకిస్తాన్ కు గట్టి సమాధానం చెప్పిందన్నారు. ఆ దాడిలో వందమందికి పైగా టెర్రరిస్టులు హతమయ్యారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందని చెప్పారు. భారత్‌పై కన్నేసిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి చెప్పిన తర్వాత దేశ సమైక్యత, సమగ్రతను చాటి చెప్పేందుకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదులు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా జవాబిచ్చారన్నారు. భారత్‌పై దాడులు చేస్తే ఊరుకోమని, తరమితరిమి కొడుతామని హెచ్చరించారు. దేశ భద్రత, దేశ ప్రజల రక్షణ కోసం సరిహద్దుల్లో కవచంగా మారి కాపలా కాస్తున్న వారికి మేం అండగా ఉన్నామని పేర్కొన్నారు.మువ్వన్నెల జెండాలు, పౌరుల భారత్ మాతాకి జై అంటూ చేస్తున్న నినాదాలతో ఓరుగల్లు దేశభక్తికి చిహ్నంగా మారిపోయింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం దుగ్గొండి మండలం లోని రేకంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు నిర్మించుకుంటున్న రంపిసా అశ్వినీ, రంపిసా కళావతి లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులదృష్టికితీసుకురావాలని అన్నారు. లబ్ధిదారుల ఖాతాలో బేస్మెంట్కు లక్ష, రూఫ్ లెవల్ బిల్లు మొత్తం 2 లక్షలు రూపాయలు జమచేయడం జరిగిందని, నిర్మాణం పూర్తి కాగానే మిగతా రూ 3 లక్షలు జమ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా



ప్రభుత్వం నుండి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయినందుకు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్, ఎంపిడిఓ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 22న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీచే రైల్వే స్టేషన్ పునః ప్రారంభం



ఏ సి ఎం( సికింద్రాబాద్) ఐ ఎస్ ఆర్ మూర్తి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25 కోట్ల నిధులచే చేపట్టిన వరంగల్ రైల్వే స్టేషన్ పునఃప్రారంభానికి సిద్దమైందని అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ( సికింద్రాబాద్) ఐఎస్ ఆర్ మూర్తి అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గతం లో వరంగల్ రైల్వే స్టేషన్ ను 21 కోట్ల నిధులతో ఆధునీ కరించామని, తిరిగి ఇటీవల మరో 25 కోట్ల తో స్టేషన్ లో అన్ని ప్లాట్ ఫామ్‌లు, పై కప్పులు, లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు, ఎలక్ట్రికల్ పనులు అధునీకరించినట్లు తెలిపారు. వీటి తో పాటు జనరల్ వేయిటింగ్ హాల్, ఏ సి వెయిటింగ్ హాల్, వి



ఐ పి లాంజ్, కోచ్ రిజర్వేషన్ బోర్డ్స్, ట్రైన్ టైమింగ్ బోర్డు, వైఫై,తో పాటు స్టేషన్ బయట వాహనాల పార్కింగ్ షెడ్, గార్డెనింగ్, అత్యంత అధునాతన కలర్ లైటింగ్ సిస్టమ్, వికలాంగుల కు ప్రత్యేక దారి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి అధునాతన వరంగల్ రైల్వే స్టేషన్ భవనాన్ని ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్నారని తెలిపారు. ఇదే రోజు కరీంనగర్, బేగంపేట రైల్వే స్టేషన్‌లు కూడా ప్రధాని ప్రారంభిస్తారని అన్నారు. ఇట్టి రైల్వే స్టేషన్ ను ప్రజలు, ప్రయాణికులు స్వచ్ఛ వరంగల్, స్వచ్ఛ రైల్వే స్టేషన్ గా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో వరంగల్ స్టేషన్ మాస్టర్ కె సారయ్య, చీఫ్ కమ్మర్షియల్ ఆఫీసర్ రాజగోపాల్, ఆర్ పి ఎఫ్,సి ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ మ్మెల్యే చామకూరి మల్లారెడ్డి

**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సుజనా**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం మేడ్చల్ ఎం.ఎల్.ఏ చామకూరి మల్లారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.సాయంకాలం తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సుజాన కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి సుజాన కి ఆలయ సహాయ కమీషనర్ ఈ.ఓ శ్రీమతి శేషభారతి, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి పత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ఈ.ఓ శ్రీమతి శేషభారతి ప్రసాదములు అందజేశారు.

# ప్రజావాణికి 86 వినతులు.

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 86 వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ ఆ సమస్యలపై పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తిరంగ యాత్రలో చిన్నారితో బిజెపి రాష్ట్ర నాయకుడు గందె నవీన్ కుమార్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

సోమవారం వరంగల్ నగరంలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యాత్రలో వేల సంఖ్యలో బిజెపి సేనతో పాటు సామాన్య ప్రజలు కూడా పాల్గొని ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలను అడ్డుపెట్టి విరోచితంగా పోరాడిన భారత సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకుడు గందె నవీన్ కుమార్ చిన్నారిని తన భుజాలపై ఎక్కించుకొని బైక్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కామారెడ్డి హరితా కాలనీలో నూతనంగా ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు అధ్యక్షులుగా సిద్ధంశెట్టి వెంకటేశం



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి పట్టణంలోని హరితా కాలనీలో నిన్న నూతనంగా ఆర్యవైశ్య సంఘం ఏర్పాటైంది. ఈ నూతన సంఘానికి "వాసవి హరిత ఆర్యవైశ్య సంఘం" అని నామకరణం చేశారు.
నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు:
అధ్యక్షులు: సిద్ధంశెట్టి వెంకటేశం , సెక్రటరీ: చిదురా ప్రశాంత్ , క్యాషియర్: బంధం శ్రీను వైస్ ప్రెసిడెంట్: కొమరిసేటి గంగరాజులు ,జాయింట్ సెక్రటరీ: జాలిగాం రామకృష్ణ , నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంఘం హరితా కాలనీలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి మరియు ఐక్యతకు కృషి చేస్తుందని ఆశిస్తున్నాము.

## కుమారుడుకి జన్మనిచ్చిన వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి

### 2 సార్లు ప్రభుత్వ ఆస్పత్రులోనే నార్మల్ డెలివరీ ఐన జడ్జి జ్యోతిర్మయి



### శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
మొదటి సారిగా వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 16 ఆగష్టు 2023 కూతురికి నార్మల్ డెలివరీ ద్వారా జన్మనివ్వడం జరిగింది.మళ్ళీ ఇదే ఆస్పత్రిలో 2వ సారి కుమారుడికి జన్మనిచ్చి మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిన న్యాయమూర్తి..ఈ సందర్భంగా సీనియర్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి కార్యవర్గ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు..

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. సోమవారం రోజున ప్రజావాణి లో (96) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కొడుకుపై తండ్రి రాడ్డుతో దాడి..మృతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కొడుకుపై తండ్రి రాడ్డుతో దాడి చేయగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కామారెడ్డి లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ కు చెందిన వడ్ల నిఖిల్(24) మూడు నెలల క్రితం దుబాయ్ నుంచి తిరిగొ చ్చాడు. వచ్చినప్పటి నుంచి మద్యం, గంజాయి, కల్లుకు అలవాటు పడిన నిఖిల్ ప్రతిరోజూ తల్లిదండ్రులతో గొడవపడేవాడు.
ఈ క్రమంలో సోమవారం నిఖిల్ తన తండ్రి భాస్కర్‌తో గొడవకు దిగాడు. ఈ క్రమంలో తండ్రి భాస్కర్ ఇనుప రాడ్డుతో నిఖిల్‌పై దాడి చేశాడు. దీంతో నిఖిల్‌కు తీవ్రగాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కొడుకు మృతికి కారణమైన తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## శికర గోపుర ప్రతిష్టాపనలో మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు





నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మే 19:
అంతర్గాం మండలంలోని మూర్మూర్ గ్రామంలో పాతాళేశ్వర స్వామి దేవాలయంలో శికర గోపుర ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అనేకమంది భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మ నాలి ఠాకూర్ హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా సహకరించేందుకు అం డగా ఉంటామని ఆమె తెలిపారు. ఆలయ శికర గోపుర నిర్మాణం పూర్తి కావడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆమె, దీన్ని గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక చైతన్యానికి సంకేతంగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో పూజారులు, ఆలయ ధర్మకర్తలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ అభివృద్ధికి 2 కోట్ల సింగరేణి సీఎస్ఆర్ నిధులు





నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మే 19:
రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయల నిధులను సింగరేణి సీఎస్ ఆర్ ద్వారా మంజూరు చేయించారు. ఈ నిధులతో నూతన పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో మంజూరైన స్థలాన్ని పరిశీలించేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం బృం దంతో కలిసి సందర్శించారు. స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధి మా ప్రథమ ప్రాధాన్యత. ఈ భవన నిర్మాణంతో విద్యార్థులకు ఉత్తమ మౌలిక వసతులు అందిస్తాం అని తెలిపారు.వెంటనే పనులు ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి, నిర్మాణ విభాగ ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతి నిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.
రామగుండం విద్యా రంగ అభివృద్ధికి ఇది కీలకమైన మైలు రాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచే దిశగా ఇది ఎంతో సహాయకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజనీర్స్, సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మే 19:
రామగుండం నియోజకవర్గంలోని 37వ డివిజన్‌లో టీయూఎఫ్ఐడిసి నిధులతో రూ. 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఈ పనులు యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి,యూత్ కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియో జకవర్గనికి అభివృద్ధి విషయంలో ఉద్యోగ కల్పన విషయంలో ముందు వరుసలో పెడుతున్నాం.300 కోట్లతో వివిధ పనుల నిర్వహణకు నిధులు కొన్ని పనులు జరుగు తున్నాయి జాబ్ మేళా ద్వారా 329 మందికి ఉద్యోగాలు కల్పించాం ఎండాకాలంలో టాంకర్ వ్యవస్థ లేకుండా వాటర్ సప్లై చేశాం మరో 90 కోట్లల రూపాయలు మంచి నీటి వ్యవస్థ మెరుగు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మొదటి సారిగా 60 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి చేరుతున్నాయి చేరే విధంగా చేస్తున్నాం ఎక్కడ కూడా ఎలాంటి లంచం లేకుండా పూర్తిస్థాయిలో ప్రజలకు ప్రజాపాలన లో సేవ జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## కారుణ్య నియామకాల్లో భాగంగా ఇద్దరికీ ప్రభుత్వ ఉద్యోగ ఉత్తర్వులు అందజేత





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కారుణ్య నియామకాల్లో భాగంగా రెండు నెలలోపే ప్రభుత్వ ఉద్యోగ ఉత్తర్వులు అందజేసిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర నియామక పత్రాలు అందుకున్న వెంటనే ఈరోజే జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెం ట్‌గా విధుల్లో చేరిన సౌఖ్య, మానస కారుణ్య నియామకాల్లో భాగంగా రెండు నెలల క్రితం విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ వడ్ల రవి భార్య సౌఖ్యకు, అలాగే అనారోగ్యంతో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్తె మానసకు, జూనియర్ అసి స్టెంట్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పి యం, రాజేష్ చంద్ర విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉ ద్యోగాలు వస్తాయని తెలిపారు. ఉద్యోగాల్లో నియామితులైన సౌఖ్య, మానస లకు అభినందనలు తెలుపుతూ, నిజా యితీగా విధులు నిర్వహిస్తూ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఓ యండి. అఫ్సర్, సూపరింటెం డెంట్లు గంగాధర్, జామీల్ అలీ తదితరులు పాల్గొన్నారు. రెండు నెలల లోపే ఉద్యోగం ఇచ్చినందుకు జిల్లా పోలీస్ సిబ్బంది ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారంభోత్సవం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
నాగర్ కర్నూలు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి తోపాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ రూ.12,600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారం భోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అం టేనే పేద గిరిజనుడికి పోడు భూమి అందించి సౌర విద్యుత్ ఏర్పాటుచేసి ఆ భూమికి సాగునీరు అందించి పంట పండించడానికి రైతు భరోసా పథకం ద్వారా పైసలందించి పండిన పంటకు గిట్టుబాటు ధర పెట్టి ప్రభుత్వమే కొని వారిని ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం. పోడు భూముల పట్టాలు ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఉచిత సోలార్ పంపు సెట్లు అందించి వారిని ఆర్థికంగా బలపడేం దుకు కృషి చేసే పథకమే. ఇందిర సౌర గిరి జల వికాసం. పథకం ఈరోజు అట్టహాసంగా నాగర్ కర్నూలు జిల్లా .అ చ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మచారం నుండి గిరిజనుల ఆదుకోవడానికి ప్రతిష్టాత్మకం గా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది.

## అబ్దుల్ కలాం ట్రస్ట్ చేయూత



నిలగిరి వార్త,పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : మే 19:
రామగుండం తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక అనాథ ఆశ్ర మంలో పెరిగిన మానస వివాహం బుధవారం నాడు ఉన్నందున డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ తరుపున ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు, అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ చేతుల మీదుగా మానస వివాహం సందర్భంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ ప్రణీత్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు రాజేందర్ సురేష్ నాయక్, తబిత ఫౌండర్ వీరేందర్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ జితేందర్,సిడిపివోలు కవిత అలేఖ్య పుష్పలత మరియు మహిళా సంఘాలు, పాల్గొనడం జరిగింది.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

### ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన గుసక సిద్ధిరాములు కూలి పని చేసుకుని జీవిస్తాడు ఈ నెల తేదీ 17వ తారీఖు నాడు ఉద యం 6:30 గంటలకు ఇంట్లో కూలి పనికి బయ టకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు దీంతో అతని కోసం తన కు టుంబ సభ్యులు వెతకగా తన ఆచూకీ ఎక్కడ లభించకపోవడంతో అతని భార్య అయిన గూస్క దుర్గావేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహావిష్కరణ

### పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కురుమల సత్యనారాయణ





నాగిరెడ్డిపేట్ పట్టణంలోని పెద్దమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ఠ సందర్భంగా ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణగ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లిని కోరారు.ఆయనతోపాటు మజి జడ్పిటిసి సామెల్, ఆలయ కమిటీ సభ్యులు భోయిని విట్టల్, గ్రామ పెద్దలు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన సత్రం భవన ట్రస్ట్ గౌరవ డైరెక్ట్‌గా సంఘునగారు రవీందర్ గౌడ్ నియామకం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా వెనుకబడ్డ లింగంపేట్ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకగా ఉండే ప్రముఖ సేవ తత్పరులు, లింగంపేట్ ఎల్లమ్మ టెంపుల్ నిర్మాత, ఉత్తర శబరిమల గా పిలువబడుతున్న నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడి నిర్మాత గౌడ ముద్దుబిడ్డ వెనుకబాట ఎల్లారెడ్డి వెనుకబడి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన లింగంపేట్ గ్రామానికి చెందిన రవి గౌడ్ గత మూడు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు, లింగంపేట్ లో ఎల్లమ్మ టెంపుల్ నిర్మాణం, ప్రతి సం వత్సరం అయ్యప్ప స్వాములకు 42 రోజులు అన్నదానం. గత రెండు దశాబ్దాలుగా వారి సేవా కార్యక్రమాలను గుర్తించిన రాష్ట్ర గౌడ సంఘం ఆదేశానుసారం శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వా మి సన్నిధిలోని వేములవాడ అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యాన్నదాన సత్రం, భవన ట్రస్ట్ గౌరవ డైరెక్ట్ గా సంఘునగారు రవీందర్ గౌడ్ ను నియమించినట్లు శ్రీ రాజరాజేశ్వర రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదానం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని సత్ర భవనంలో అందజేశారు.

## అవగాహన కార్యక్రమం జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి జిల్లాలోని విద్యాసంస్థల యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల లో స్కూల్ బస్సు ప్రమాదాలు తక్కువగా ఉ ండేవని. ఈ సంవత్సరం స్కూల్ ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కే శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటర్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటర్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హోంగార్డ్స్, స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# సి ఎస్.బి బ్యాంకును ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ' సి ఎస్.బి బ్యాంక్ ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస రావుతో కలిసి ముఖ్యఅతిథిగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సి ఎస్.బి బ్యాంకు వారి కొత్త బ్రాంచ్‌ను ఇక్కడ ప్రాంభించుకోవడం చాల సంతో షకర మైన విషయం అని , ఇక్కడి ప్రాంత వాసులకు ఎంతగానో తోడ్పడుతుంది అని ,వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు పనిచేసి వారి మన్ననలు పొందాలని ,,వినియోగదారులు దేవుళ్ళతో సమానం కావున వినియోగదారులకు మంచి సేవలు అందించి వారి మన్ననలు పొంది మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి అభివృద్ధి చెందాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు . ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు .

# హెల్ టాటా మని చారిటబుల్ అన్నదానం



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హెల్త్ టాటా మని చారిటబుల్ ట్రస్ట్ పిల్లర్ మాత ఫౌండేషన్ పోస్టినా పౌండేషన్ జనహిత సేవ ట్రస్ట్ సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ నందు గాది భువనేశ్వర్ 5వ వర్ధంతి సందర్భంగా గాది రత్నకుమారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హెల్ టాటా మని చారిటబుల్ ట్రస్ట్ ఫౌడర్ కాకు మను జ్యోతి అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు ఫౌండర్ స్వర శ్రీ డాక్టర్ కొండలరావు శోభన్ బాబు సేవ సమితి రాష్ట్ర మహిళా కన్వీనర్ ప్రేమలత జగదంబ సావిత్రి జోశ్విన్ లతా లావణ్య కవిత వినయ్ అందరూ కలిసి సుమారుగా 250 మందికి అన్నదాన వితరణ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో కొండలరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగానూ గర్వంగాను ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్వాతంత్ర్య సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో భూ పోరాటాలు.
సి పి ఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్.

భిక్నూర్ మండలంలో పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సందర్భంగా జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య గారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు ప్రజలు భూ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు సుందరయ్య గారి జీవితం దేశ ప్రజలకు ఆదర్శమన్నారు రెండుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎంపీగా గెలిచి పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన ఒకే ఒక్క వ్యక్తి అని ఆయన అన్నారు. సుందర్ రాంరెడ్డి గా ఉన్న ఆయన పేరును సుందరయ్యగా మార్చుకుని హనుమంతుకు వచ్చిన 200 ఎకరాల భూమిని పేద ప్రజలకు వచ్చిన మహనీయుడు అన్నారు స్వాతంత్ర పోరాటం నుంచి భూ పంపిణీ జరిగిన పోరాటాల్లో ఆయన పాల్గొని అనేక నిర్బంధాలను ఎదుర్కొని నిలబడ్డ ప్రజా నాయకుడని అన్నారు. ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాత అయినటువంటి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి పోరాట స్ఫూర్తితో ఈ జిల్లాలో అన్య ప్రాంతమైన అసెస్మెంట్ భూములు వాటిని పేద ప్రజలకు అర్హులకు ఇచ్చేంతవరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు మండల్ నాయకులు మాడుగుల ప్రవీణ్ పేరం నర్సవ్వ బాబ్జాన్ శ్యామల హనుమాన్లు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివిధ దళాలకు పాదాభివందనం చేస్తున్నాం

**కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత ఖ్యాతిని చాటిచెప్పిన త్రివిధ దళాలు, భారత సైన్యానికి పాదాభివందనం చేస్తున్నామని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు.
సోమవారం రాత్రి కామారెడ్డి పట్టణంలోని గాంధీ గంజ్, జేపీఎన్ రోడ్, సిరిసిల్ల రోడ్, స్టేషన్ రోడ్డు, రైల్వే కమాన్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ తిరంగార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేయడానికి భూమిపై, గాలిలో సముద్రంలో ధైర్యంగా పోరాడిన మన సైనికుల ధైర్యసాహసాలను గౌరవించేందుకు కామారెడ్డి ప్రజలు నేడు కామారెడ్డి పట్టణంలో తిరంగాయాత్ర చేపట్టామన్నారు. భారత సైన్యం, త్రివిధ దళాల తెగువ 23 నిమిషాల పాటు ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. వారి తెగువ చాలా గొప్పదని కొనియాడారు. కామారెడ్డి పట్టణంలో తిరంగా ర్యాలీలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో శిఖర దర్శనంతో మోక్షం ఇక్కడి రాజగోపురం దర్శనంతోనే శివా అనుగ్రహం

**శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ.**

**నేరేడ్మెట్ శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ రాజగోపురం వైభవంగా ప్రారంభం**

**భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం ,**

**మారుమోగిన శివనామ స్మరణ**

**మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి**

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారీ స్థాయిలో నిర్మించిన ఆలయ రాజగోపురం ప్రారంభోత్సవం సోమవారం ఉదయం నేత్రపర్వంగా జరిగింది. శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ రాక సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన నేరుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో ఐదు కలశాలకు స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించి యంత్ర ప్రతిష్ఠ, సతీ సమేత నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించారు.







గ్రామదేవతలు శ్రీ నల్ల పోచమ్మ ,శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్ల వాహన యంత్ర ప్రతిష్ఠలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ అనుగ్రహ భాష్యమిస్తూ శ్రీశైలంలో శిఖర దర్శనం వల్ల ముక్తి లభిస్తుందని , నేరేడ్మెట్ లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ రాజగోపురం సందర్శిస్తే శివానుగ్రహం కలుగుతుందని స్వామీజీ స్పష్టం చేశారు. ఇక్కడి ఆలయం మంచి క్షేత్రంగా విరాజిల్లుతుందని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథుడు ఇక్కడ సాక్షాత్తుగా ఉన్నారని అన్నారు. చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పండ్లు పూలు దక్షిణ సమర్పించారు. అనంతరం స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ రాజగోపురం యంత్ర శిఖర ప్రతిష్ఠ సందర్భంగా భారీ స్థాయిలో భక్తజనం తరలివచ్చారు. నేరేడుమెట్ పరిసర ప్రాంతాలలోని వివిధ దేవాలయాల కమిటీ వారు ఆలయ రాజగోపురం సందర్శించారు ఈ సందర్భంగా పలువురు దాతలను , ఆలయాల కమిటీల నిర్వాహకులను శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు గత మూడు రోజులుగా కొనసాగిన రాజగోపురం శిఖర ప్రతిష్ఠ పూజలు వైభవంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ జిఎం రమేష్, అధ్యక్షులు బి ఎం రాజారామ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రాజు ,ఆలయ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు, సామల సత్యనారాయణ, రియల్ విజయ్ కుమార్,గంగాధర్ కృష్ణ, కొత్తింటి అశోక్, ఎలిమెల గణేష్, బడే మనోజ్, సువర్ణ లక్ష్మి, జంగిలి శివకుమార్, కట్టెల నరేష్, మధ్యలో సుధాకర్, ఆకుల సంతోష్, జంగిలి మహేశ్వరి, ఆకుల మీనా, ఉమాదేవి, భువనేశ్వరి, గంగాధరి నేహా తో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు గంటలపాటు ట్రాఫిక్ పోలీస్ అధికారులు రోడ్ డైవర్షన్ చేసి రాజగోపురం శిఖర ప్రతిష్ఠ సజావుగా జరిగేందుకు సహకరించారు.

# ఢిల్లీలో మరో గౌరవ డాక్టరేట్ అందుకున్న కవి,పాత్రికేయుడు డాక్టర్ మోటూరి నారాయణరావు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

దేశ రాజధాని న్యూఢిల్లీ కళామంచ్ ఆడిటోరియంలో పాత్రికేయుడు , కవి,రచయిత డాక్టర్ మోటూరి నారాయణరావు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దోమన చిన్నారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతీయ అవార్డులు 2025, గౌరవ డాక్టరేట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా సాహితీ, సామాజిక సేవలు అందిస్తున్న మోటూరి నారాయణ రావు కు గౌరవ డాక్టరేట్ ను సెంట్రల్ జివిస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రహ్మాన్ (ఐ.ఆర్.ఎస్) , నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి లక్ష్మీనారాయణ, విశాఖపట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ డి నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు న్యాయవాది , డాక్టర్ వి. శ్రీనివాసరావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దోమన చిన్నారావు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ స్వీకారోత్సవం జరిగింది. తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శిగా, శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడిగా, సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సాహిత్య సేవలందించటంతో పాటు ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ గా డాక్టర్ మోటూరి నారాయణరావు సమాజంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పటాన్ చెరు నియోజకవర్గంలో దాదాపు ఎనిమిది రాష్ట్రాల నుంచి సహస్ర కవులను ఒకచోట సమావేశపరచి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించటంతో పాటు వందమంది కవులతో వంద అంశాలతో వెలువరించిన శత కవన కృతులు, మరో 58 సంకలనాలను ప్రచురించిన డాక్టర్ మోటూరి నారాయణరావు సాహిత్య సేవలకు, అదే విధంగా సామాజిక సేవలకు గాను సన్ రైజ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ను అందించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జివిస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రహ్మాన్ (ఐ.ఆర్.ఎస్) ,నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి లక్ష్మీనారాయణ, విశాఖపట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ డి నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు న్యాయవాది ,డాక్టర్ వి. శ్రీనివాసరావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ దోమన చిన్నారావు మాట్లాడుతూ.. సామాజిక, సాహిత్య సేవలను జాతీయంగా పేద ప్రజలకు అందిస్తున్న సాహితీ వేత్తలు, సామాజిక వేత్తలను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనే ఉద్దేశంతోనూ, వారందరూ ప్రపంచ ఖ్యాతి పొందాలని , ప్రతీఒక్కరూ గుర్తించాలని అలాంటి మంచి ఉద్దేశం ఉన్నవారికి సమాజంలో మంచి గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల నుండి వచ్చిన వారికి ప్రధానం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీ నుండి 30 మందికి గౌరవ డాక్టరేట్లు 20 మందికి జాతీయ అవార్డులను ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రధానం చేయడం



జరిగిందన్నారు . ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. సమాజ హి తమే సాహిత్య అభిమతం కావాలనే ఉద్దేశంతో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా జాతీయ స్థాయిలో ఎందరో ఔత్సాహిక రచయితలను ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. తానా సమన్వయ కర్త చిగురుమళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో తెలుగు భాషాభివృద్ధి కోసం, మన సంస్కృతి సంప్రదాయాలను పరి రక్షణ కోసం జరుగుతున్న అమ్మ,నాన్న, గురువు శతకార్చన కార్యక్రమం, వందే విశ్వ మాతరం పేరుతో వంద దేశాల తెలుగు సాహిత్య యాత్రలో భాగంగా భారత దేశ ప్రతినిధిగా పనిచేస్తుండటం, అదే విధంగా ఒక వైపు సాహిత్య సమా వేశాలు, మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న డాక్టర్ మోటూరి నారాయణరావుకు మరో డాక్టరేట్ వరించటంపై పలువురు నాయకులు, సాహితీ వేత్తలు, పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా జరుగనున్న బీసీ సదస్సుకు అఖిలపక్ష నేతల ఆహ్వానం

**బీసీల్లో అవగాహన, ఐక్యతను చైతన్యాన్ని కల్పించుటకు త్వరలో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సు..**

**జనాభా దామాషా ప్రకారం హక్కులు కల్పించాలని నేతలద్వార ప్రభుత్వాలకు విజ్ఞప్తి..**

**కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు**

**పోలాస నరేందర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో మధ్యాన్నము బీసీ సాధికారిత సంఘం ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ తో పాటుగా బీసీ నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్ మ్యాణ రాజేష్ అన్నారపు ఇస్తారి ఓన్నారపు దేవయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ, గత కొన్ని దశాబ్దాల నుండి బీసీ వర్గాలు బీసీ సంక్షేమము కొరకు బీసీ జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించాలని బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో చట్ట సభల్లో విద్య ఉపాధి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాల ద్వార వినతి పత్రాల ద్వార కోరుతున్నప్పటికి స్వాతంత్ర్య ఫలాలు రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అందడం లేదని బడ్జెట్లో బీసీ కులవృత్తులకు సరైన కేటాయింపులు లేక బీసీ కార్పొరేషన్లకు ఫెడరేషల్లకు నిధులు లేక రోజు రోజుకు బీసీ కుల చేతి వృత్తులు అంతరించి పోతున్నాయని బీసీ కులాలకు జీవనోపాధి లేక కొన్ని బీసీ కుటుంబాల బ్రతుకులు చితికి పోతున్నాయని అందుకు గాను ముందుగా బీసీల్లో అవగాహన ఐక్యతను చైతన్యాన్ని పెంపొందించుటకై జూన్ మాసంలో వేములవాడలో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని ఈ బీసీ చైతన్య సదస్సును రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం జరుగునని సదస్సుకు అఖిలపక్ష నేతలను ఆహ్వానిస్తున్నామని వారికి బీసీల సమస్యలను వివరిస్తామని వారి ద్వార బీసీ సమస్యలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టికి వెళ్ళేలాగ వాటి పరిష్కారం జరిగేలాగ అఖిలపక్ష నేతలను కోరనున్నట్లు కొండ దేవయ్య అన్నారు..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ముస్లిం బీసీ జనాభా మొత్తం కలిపి 56.36 అని తేలిందని స్థానిక సంస్థలలో విద్య, ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ ఉభయ సభల్లో



తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి వేరు,వేరుగా రెండు బిల్లులను పంపించడం జరిగిందని అందుకు గాను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేపట్టుటకు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు మరియు రాష్ట్ర ఉభయ సభల్లో రిజర్వేషన్ బిల్లులను ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అఖిలపక్ష పార్టీల నేతలకు శాసనసభ్యులకు,ఎమ్మెల్సీలకు నరేందర్ బీసీ సాధికారిత సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం చట్టబద్ధంగా శాస్త్రీయంగా సంపూర్ణంగా అమలు చేయాలని చట్ట సభల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని త్వరగా కేంద్ర ప్రభుత్వం కూలగణన సర్వేను చేపట్టాలని, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పథకం బకాయిలు చెల్లించాలని మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి కోటాను 300 నుండి 1000 మంది విద్యార్థుల వరకు పెంచాలన్న తదితర సమస్యలను అఖిలపక్ష నేతల ద్వార ప్రభుత్వాల దృష్టికి తీసుక వెళ్లేలాగ కృషి చేస్తామన్నారు.

# ఎన్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న అ'పూర్వ' సమ్మేళనం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ, మొదటి బ్యాచ్ విద్యార్థులు వారంతా 20ఏండ్ల క్రితం కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం వృత్తి, ఉద్యోగ కుటుంబ బాధ్యతలు తదితర కారణాల వల్ల ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. అయినప్పటికీ మళ్ళీ అందరం ఒక్క దగ్గర కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను అపూర్వ ఘట్టాలను గుర్తు చేసుకోవాలనుకొన్నారు. అనుకున్నట్లే ఆదివారం అందరూ ఒక్కచోటికీ చేరారు. ఆనాటి మధుర స్మృతులను, తరగతి గదుల్లో చేసిన అల్లర్లను, గురువులు నేర్పిన విద్యను, వారి త్యాగాలను గుర్తు చేసుకుని ఓ వైపు సంతోషాన్ని మరోవైపు భావోద్వేగాలను వ్యక్తం చేస్తూ మళ్ళీ ఒక్కసారిగా వెనకటి రోజుల్లోకి వెళ్ళారు. ఈ అ 'పూర్వ' ఆవిష్కరణకు వేదికగా నిలిచింది రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ, మొదటి బ్యాచ్ విద్యార్థులందరూ ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసుకుని 20ఏండ్ల తర్వాత అందరూ ఒక్క దగ్గరికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు అప్పటి పరిస్థితులను నెమరు వేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను పోల్చుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ క్రమంలో తమతో కలిసి చదువుకొని అకాల మరణం పొందిన లింగంపల్లి మహేష్ గుంటి సురేష్‌తో పాటు పాఠశాల అభివృద్ధికి



ఎంతో కృషి చేసిన గెంట్యాల నారాయణ మాజీ ఎంపీటీసీ చీటి విజయ రావు ఆనాటి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డిల జ్ఞాపకార్థంగా విద్యార్థులు అధ్యాపకులు పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాడు విద్య బుద్ధులు నేర్పి ఈనాడు ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన గురువులతో పాటు పాఠశాల అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన వ్యక్తులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక మెమెంటో పెన్నులను బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్ బాబు అధ్యాపకులు లక్ష్మయ్య, రజినీ శ్రీనివాస్ భాస్కర్ మురళీ సతీష్ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం దేవయ్య, మారుపాక లస్మయ్యలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి రూ. 11,116/- 50 కిలోల బియ్యం పట్టుచీర వితరణ



**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిరిసిల్ల చిన్న బోనాల గ్రామానికి చెందిన పత్తిపాక సాగర్ పద్మ దంపతుల కూతురు వివాహం ఈనెల 23న జరుగనుంది. మగ దిక్కులేని సంసారం ఎలా ఉంటుందో మనందరికీ దాదాపు తెలిసిందే. అలాంటిది అమ్మాయి పెళ్లి అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం. అమ్మాయి పెళ్లి పెట్టుకున్నాము మీ వంతు ఏదైనా సహకారం అందించండి అని అమ్మాయి బంధువులు కోరడంతో ట్రస్టు మరియూ ఇతర వాట్సప్ గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు స్పందించి 11,116/- రూపాయలు పీర్ మహమ్మద్, రఘురాం ట్రేడర్స్ మరియూ కైలాష్ వ్యాస్ అందించిన బియ్యం, విశాల షాపింగ్ మాల్ వేములవాడ సిరిసిల్ల వారు అందించిన పట్టుచీర సోమవారం రోజున పెళ్లికూతురు తల్లి పత్తిపాక పద్మకు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. పెళ్లికూతురు తల్లి పద్మ మాట్లాడుతూ వేములవాడ నుండి వచ్చి మాఅమ్మాయి గాయత్రి పెళ్లికి సహకారం అందించినందుకు మీ ట్రస్టు వారిని జీవితాంతం మరిచిపోలేమన్నారు ట్రస్టు సభ్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగానే దాతలు స్పందించి సహకారం అందించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్, సభ్యులు డాక్టర్ రవీందర్ వొడ్యాల వేణు పొలాస రాజేందర్ పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్యకి ఘన నివాళి

**సుందరయ్య జీవితం మనకు ఆదర్శం కావాలి**

**సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్.**



నీలగిరి వార్త,హుజూర్ నగర్

తన జీవితాన్ని చరిత్రగా చెప్పుకునే విధంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో కామ్రేడ్ సుందరయ్య 40వ,వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అవిశ్రాంత పోరాట యోధుడని,స్వాతంత్ర్య సమరాంగణంలో అతడొక సోషలిస్టు భావధార చారిత్రక తెలంగాణ సాయుధ పోరాటానికి నేతృత్వమిచ్చిన మహా నాయకుడిని, భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కాలాన్ని వెంటబెట్టుకు నడిచిన వారిని,జీవితం అణచివేతకు గురవుతున్నప్పుడు హక్కులు నిరాకరించబడుతున్నప్పుడు ధిక్కారమే మార్గమని చూపినవాడని,లొంగిపోతే జీవితం లేదని చాటిన వాడిని,ఈ దేశంలో మార్క్సిజమనే నిజాన్ని పొత్తిళ్లకెత్తుకుని మరోవైపు అస్థిత్వ వాదాలు, మత రాజకీయాలు,మూక సంస్కృతి, మనువాద భావజాలంలో మనిషి తనను తాను కోల్పోయి మరబొమ్మగా మారుతున్నాన రాజకీయాలు కార్పొరేట్ల కట్టు బానిసలుగా దిగజారి పోయాయని, ఈ నేపథ్యంలో సుందరయ్య జీవితం మనకు కర్తవ్యాన్ని గుర్తుచేస్తుందని, పుచ్చల పల్లి సుందరయ్య ఆలోచన, ఆచరణ మనకో అద్భుతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని,వారి ఆశయ సాధనకై కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాట కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమర రాజు,కోశాధికారి కంచుపాటి రాంబాబు, ఉపాధ్యక్షుడు పల్లపు రామకృష్ణ,ఉపతల నరేష్,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, దారా శ్యామ్,ఉపతల్ల రామకృష్ణ,కస్తాల శాంతయ్య,నందిపాటి సైదులు, రామాంజ నేయులు, వెంకటేశ్వర్లు, శ్రీను,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి

**-భారతకమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతకర్త కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య**

**-కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఈదేశానికి ఆదర్శం**

**-సిపిఎం పార్టీమండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 19

మునగాల:దక్షిణభారతకమ్యూనిస్టు పార్టీనాయకుడు,స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలనుమండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య భవనం లో సిపిఎం పార్టీమండల కమిటీఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సిపిఎం పార్టీకార్యదర్శి బుర్రి శ్రీరాములు హాజరై మాట్లాడారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిజంరాజు దోపిడీ, భూస్వాముల వెట్టిచాకిరి వ్యవస్థను ఎదిరించి దున్నే వాడికి భూమి అనే నినాదంతో రైతులను సమీకరించారానిఅన్నారు.రజాకార్లకు ఎదురొడ్డి,బడుగుబలహీన వర్గాలకు అయన గొంతుక అయ్యారానిఅన్నారు.సుందరయ్య జీవితంపేదలకోసం,సమాజసమానత్వంకోసం అంకితమైనారు అని కొనియాడారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీసభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చ లికూర స్వరాజ్యం, ఎస్.కె.సైదా,జిల్లానాయకులు దేవరం వెంకటరెడ్డి,మండలకమిటీ సభ్యులు చందా చంద్రయ్య, మండవ వెంకటాద్రి,వినోద్, పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి రాజకీయాలకు సుందరయ్య స్ఫూర్తి అవసరం

**రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి**




గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 19:

దక్షిణ భారతదేశంలోని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తి నేటి రాజకీయాలకు అవసరమని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం సుందరయ్య 40వ, వర్ధంతి సందర్భంగా గట్టుపల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రైతు సంఘం సమావేశంలో ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.భారత కమ్యూనిస్టు పార్టీకి( మార్క్సిస్టు) 1964 నుండి 1984 వరకు పార్టీ కార్యదర్శిగా పనిచేశారని,భారతదేశంలో వచ్చినఅతివాద, మితవాద ధోరణులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీని పెంచడమే గాక కేరళ,బెంగాల్, త్రిపురల లో 30 సంవత్సరాల పాటు మార్క్సిస్టు పార్టీని అధికారంలోకి తేవడానికి సుందరయ్య గారి చేసిన కృషి గణనీయమైనదన్నారు. అంతేగాక బిజెపి ప్రమాదాన్ని 1975లో గుర్తించి మార్క్సిస్ట్ పార్టీని హెచ్చరించారు. భారతీయ భారతీయ జనసంగ్ ను భారతీయ జనతా పార్టీగా మార్చినప్పటికీ దేశంలో మతోన్మాదం, విచిన్నవాదం ప్రోత్సహించడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో బిజెపి చేస్తున్న కుట్రను ఆనాడే బయటపెట్టారని ఆయన అన్నారు.దేశ రాజకీయాలలో బిజెపి ప్రమాదం ఎదుర్కోవడానికి సిపిఎంపార్టీ సన్నద్ధంకావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, సాగర్ల మల్లేష్, మారయ, కృష్ణయ్య పాల్గొన్నారు.



# గొల్లకురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలి

**పశు సంవర్ధక శాఖకు వెంటనే మంత్రిని నియమించాలి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కమీటి ఆధ్వర్యంలో చేతి వృత్తిదారుల భవనంలో జిల్లా అధ్యక్షులు కదం లింగయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్లకురుమలకు గొర్రెలు కొనుగోలు చేయడానికి ఒక్కరికి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని ,పశుసంవర్ధక శాఖలో ఖాళీ పోస్టులు, గొర్రెల మేకలకు పశువుల హాస్పిటల్ అన్ని రకాల రోగాలకు సంబందించిన వాక్సిన్. నట్టల మందులు అందు బాటులో ఉండేలా చర్యలు, గొర్రెలు ప్రమాద వైశత్ చని పోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ఉచితంగా చేపిస్తామని హామిలు ఇచ్చారని అన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెలకు 10 లక్షలు ఎక్స్ గ్రేసీయాచెల్లిస్తామని హామి ఇచ్చి, ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న గొల్లకురుమల సమస్యలు పరి స్కారంలో ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగ్గడి అక్కడే అన్న ట్లుగా ఉన్నదని విమర్శించారు. రెండు సంవత్సరాల నుండి గొర్రెలకు నట్టల నివారణ మందులు సరఫరా చేయ డం లేదుని, గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణి కోసం డిడి లు కట్టిన వారు ఇంక చాలా మంది ఉన్నారని, వారందరికీ వెంటనే గొర్రెల పంపిణి చేపట్టాలని అన్నారు.

సోసైటీ ఎన్నికలు నిర్వహించడంలో అధికారుల ఆలసత్వం విడాలని చెప్పారు. గొల్లకురుమలు ఐక్యంగా ప్రభుత్వంపైన ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పోరం బోకు భూములు సోసైటీ లకు ఇవ్వాలని,559 జీవో ప్రభుత్వ పోరంబోకు, రోడ్లుచెరువులు కుంటల వెంట తుమ్మ. రావి కొమ్మలు కొట్టుకోవడం కోసం 1016 జీవో లు ఉన్నాయని కాని అవి అమలులోప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య,వజ్జ వినయ్,కంచు కోట్ల శ్రీనివాస్, రాజుల నాగరాజు, గుండాల లింగయ్య, వీర బోయిన సైదులు, చిట్లింగి యాదగిరి, కుక్కల సాంబయ్య, ఎం.సైదులు తదితరులు పాల్గొన్నరు.

# పోడు భూముల సమస్య పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**



దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా పాలనలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.సోమవారం సిపిఐ నేరేడుగొమ్ము మండల 4వ, మహాసభ జిల్లా సమితి సభ్యులు యసాని పాండురంగా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిదిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మహాసభ ప్రారంబానికి ముందు ఏర్పాటు చేసిన సిపిఐ జండాను ఆయన ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎర్రజండా పోరాడుతుందని అధికారం లేకున్నా ప్రజల పక్షాన నిలబడిన ఎర్రజండా 100 ఏళ్ల ప్రస్థానంలో ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని అన్నారు. ప్రజలు బుర్జువా రాజకీయ పార్టీల వలలో పడి మోసపోకుండా కష్టాల్లో బాగమయ్యే కమ్యూనిస్ట్ పార్టీని అం దరించాలని అన్నారు.పార్టీని నేరేడుగొమ్ము మండలంలో విస్తరించాలని నాయకత్వం అదిశగా పనిచేయాలన్నారు. పార్టీలో రైతులు, మహిళలు,యువత, విద్యార్థులు, కార్మికు లను చేపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేరేడు గొమ్ము మండలానికి సంభందించిన లిఫ్ట్ లను ప్రభు త్వం త్వరతగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరందించాలని అన్నారు.నేరేడుగొమ్ము మండలంలో గిరిజనులు, ఇతర రైతులు ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం పోడు భూముల సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలని కోరారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా తడిసిన దాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం,అధికారులను ఆయన కోరారు.ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,జిల్లా సమితి సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి, యాసాని పాండు రంగా రెడ్డి, సిపిఐ మండలకార్యదర్శి బొమ్ము అచ్చయ్య,సహాయ కూరాకుల రమేష్,శాఖ కార్యదర్శులు బొమ్ము రామాంజనే యులు, మాసమోని బిక్షం,బెజవాడ లక్ష్మయ్య, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# మక్కా హజ్ యాత్రకు వెళ్తున్న షేక్ రఫీ బాయ్‌కి సన్మానం

**సన్మానించిన ఎండి.అజీజ్ పాషా, మత పెద్దలు, ముస్లిం సోదరులు**





నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం నుండి మక్కాహజ్ యాత్రకు వెళుతున్న షేక్.రఫీ బాయ్ కి ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఎండి.అజీజ్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఉ స్మానియా మసీదులో నిర్వహించారు.

హజ్ యాత్రకు వెళ్తున్న వారు అల్లా దయతో క్షేమంగా వెళ్లి మక్కా యాత్ర పూర్తిచేసుకుని చేసుకుని దిగ్విజయంగా రావాలని ప్రత్యేకదువా, ప్రార్థనలుచేశారు.ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ముస్లింల మత పెద్ద ముక్తి మొహమ్మద్ గౌసుద్దీన్ హమాట్లాడుతూహజ్‌యాత్రవిశిష్టతను వివరించారు.

మక్కా యాత్ర (హజ్ యాత్ర) ఇస్లాం మతంలో చాలా ముఖ్య మైనదని, ఇది ముస్లింలు తమ జీవితంలో ఒక్కసారైనా తప్పనిసరిగా చేయవలసిన ఒక దివ్యమైనదని అన్నారు.

**మక్కా యాత్ర యొక్క ప్రత్యేకతలు**

కాబాను దర్శించడం మక్కా యాత్రలో అత్యంత ముఖ్యమైనది కాబాను దర్శించడమని, కాబా ఇస్లాం మతం లో అత్యంత పవిత్రమైన స్థలమని,(దేవుని ఇల్లు)యాత్రికులు కాబాను ఏడుసార్లు ప్రదక్షిణ (తవాఫ్) చేస్తారని తెలిపారు.

**అరాఫత్ మైదానంలో నిలబడటం**

హజ్ యాత్రలో యాత్రికులు అరాఫత్ మైదానంలో నిలబడి దేవుణ్ణి స్తుతించి, క్షమాపణ కోరుకుంటారని.ఇది యాత్రలో ఒక ప్రధానమైన కార్యక్రమమని, యాత్రికులు అరాఫత్ మైదానంలో నిలబడ్డాక మినీకి వెళ్లి,అక్కడ కొంత సమయం గడుపుతారని,మినీలో యాత్రికులు అల్లాహ్ ను స్మరించుకుంటారని,ప్రత్యేకమైన ప్రార్థనలు చేస్తారని, యాత్రి కులు జెమ్ల పవిత్ర స్థలాన్ని దర్శించి,అక్కడ పవిత్రమైన నీటితో స్నానం చేస్తారని అన్నారు.

**మక్కా మసీదులో ప్రార్థనలు**

మక్కా మసీదులో ప్రార్థనలు చేయడం కూడా హజ్ యాత్రలో ఒక భాగమే అని,ఈ మసీదు ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన మసీదులలోఒకటిఅనిఆయన అన్నారు.

**మదీనాకు వెళ్లడం**

హజ్ యాత్రలో భాగంగా యాత్రికులు మక్కా నుండి మదీనాకు వెళ్లడం కూడా ఒక ప్రత్యేకతని,మదీనాలో ముహమ్మద్ ప్రవక్త సమాధి ఉందని,అక్కడ యాత్రికులు దర్శనం చేసుకుంటారని,

హజ్ యాత్ర ఒక ఆధ్యాత్మిక అనుభవమని, యాత్రికులు ఈ యాత్ర ద్వారా దేవునితో మరింతగా కనెక్ట్ అవుతారని,తమ జీవితాలు మారుతాయని అని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, హాజీ అబ్దుల్ మజీద్ భాయ్,మౌలానా మక్సుద్ సాహెబ్, రషీద్ భాయ్,మదర్ ఖాన్,సిరాజ్,లతీఫ్ భాయి, నయీమ్, భాష,రాజవాలి బాబా,సుభాని,మీరా,జానీ మియా, ఖాజావలి, మోహిన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పీడత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

**ఎర్ర జెండా పేదలకు అండ**

**సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు**



నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, సీఆర్కే,

దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అలుపెరగని యోధుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య గారి ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు

స్థానిక కోదాడ పట్టణంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి జోహార్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో 1913 మే ఒకటి న ఒక ధనిక కుటుంబంలో పుట్టాడు. 13వ ఏట నుండి తన గ్రామంలో వెట్టి చాకిరి అంటరానితనం అసమానతులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని. వారన్నారు 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టి వేలాది గ్రామాలలో గ్రామ సభలు పెట్టి దిన్నేవాడుకే భూమి కావాలని పెట్టి చాకిరి నశించాలని భూస్వామ్య విధానం పోవాలని పేద ప్రజలను చైతన్యం చేస్తూ అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర సుందరయ్యకు ఉందని వారన్నారు. పార్లమెంటు సమావేశాలకు తన సైకిల్ పై వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపైన గలమెత్తి గర్జించి మాట్లాడేవాడని వారన్నారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం ఆంధ్రప్రదేశ్లో సమగ్ర నీటి పథకం వంటి అనేక పుస్తకాలు రసించేవారని మహారాష్ట్రకు చెందిన లీల నిరాడంబరంగా వివాహమాడి వ్యక్తిగత జీవితంలోను ఆదర్శవంతంగా నిలిచారని వారన్నారు తన చిన్న వయసు నుండి చనిపోయేంతవరకు అనునిత్యం సిపిఎం పార్టీ ని ముందుకు తీసుకుపోయేందుకు ఎర్రజెండా పేదలకు అండ అంటూ 40 సంవత్సరాల క్రితం తుది శ్వాస విడిచిన వారి ఆశయాన్ని మరువబోమని వారి ఆశయ సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ముందుకు వెళుతుందని ఈ దిశలో ప్రజలు యువత యువకులు ముందుకు రావాలని వారు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ షేక్ బాలేమియా షేక్ జానీ అభ్యుదయ అకాడమీ నాయకులు మొలుగూరి సురేష్ కవిత నందిపాటి సతీష్ రామారావు వెంకన్న నరసయ్య ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథ ఆలయంలో ప్రత్యేకపూజలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-



పవిత్రమైన వైశాఖ మాసంలో నాలుగవ సోమవారం నాడు స్థానిక విశ్వనాథ స్వామి ఆలయం నందు ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి , అభిషేకము,అష్టోత్తర హా రతి పూజలు మధ్యాహ్నం గంటల వరకు నిర్వహించారని కార్యనిర్వా హక అధికారి యం పి లక్ష్మణరావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు.

ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భక్తులు శంభో శంకర మహాదేవా అంటూ అభిషేకం పూజ లో పాల్గొన్నారు. ఆలయానికి ప్రతి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలలో పాల్గొన్నారని ప్రధా న అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. అతిపురాతనమైన, మహిమాన్వితమైన శివా లయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని, మహాదేవుని ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు. ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లెపల్లి మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురు కుల విద్యాలయంలో గతంలో చదివి, ఉపాధి లేని వారు ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్విని యోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శౌరీలు సూచించారు. 2017-2020 విద్యా సంవత్సరం మధ్య చదివిన 19-25 ఏళ్ల వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు కొండమల్లె పల్లి లోని కళాశాలలో మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నూతన ఎస్సైగా అజ్మీర రమేష్



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా అజ్మీర రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొండ మల్లేపల్లి ఎస్సైగా పనిచేసిన ముత్యాల రామ్మూర్తి బదిలీపై చింతపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లడం జరిగింది. నూతన ఎస్సై అజ్మీర రమేష్ గతంలో దేవరకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై అజ్మీర రమేష్ గారికి ఘనంగా స్వాగతం పలికారు.

# ఆర్ఎంపీలపై దాడులను ఆపాలి

**సిపిఐ జిల్లా నాయకులు రామలింగయ్య**



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, మే 19:

గ్రామీణ ప్రాంత వైద్యులు (ఆర్ఎంపి )ల పై నేషనల్ మెడికల్ కమిషన్ (%చీవీజ%) చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని సిపిఐ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య కోరారు. సోమవారం చండూరు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల కు ఎంతో కాలం నుండి సేవ చేస్తూ ప్రజలకు అనునిత్యం అందు బాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు తమ వంతుగా కృషి చేస్తూ జీవనోపాధి పొందుతున్న గ్రామీణ వైద్యులు ( ఆర్ఎంపి ) లపై నేషనల్ మెడికల్ కమిషన్ చేపడుతున్న అక్రమ దాడులను తక్షణమే నిలిపివేయాలని, అదేవిధంగా గ్రామీణ వైద్యులను ప్రభుత్వము గుర్తించి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో నల్గొండ జిల్లాలోని ఆర్ఎంపీలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసు కొస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, బొడ్డువెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు రాములు, వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ని మర్యాదపూర్వకంగా కలిసిన యాదగిరి

నీలగిరివార్త /మే 19/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



మండల కేంద్రానికి నూతన తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేప ట్టిన హేమలతను సిపిఐ మండల కార్య దర్శి జిల్లా యాద గిరి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్క రించి స్వాగతం పలికారు, ఆయన వెంట సిపిఐ నాయకులు జడ భీమయ్య బస్కా పరమేష్, పుట్టల కృష్ణ, మాతంగి సత్యం దాసరి లింగయ్య, జిల్లా ఆనందం తదితరులు ఉన్నారు.

# ఆదర్శనీయుడు సుందరయ్య:రంగన్న

**వర్ధంతి సందర్భంగా భారీ ర్యాలీ, రక్తదానం**



నీలగిరివార్త /మే 19/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

ఆదర్శనీయుడు సుందరయ్య అని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అనంతరం ఈదులగూడెం నుండి రాజీవ్ చౌదరి మీదుగా సిపిఎం కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 35 మంది యువకులు రక్తదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నప్పుడు నుంచి పేద ప్రజల కోసం ఉద్యమాలు పోరాటాలు సాగించారని చెప్పారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించారని చెప్పారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా నిలిచారని కొనియాడారు. ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుడిగా ఉండి సైకిల్ పై పార్లమెంట్ కి వెళ్లి ప్రజా సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఆయన భారతదేశానికి ఆదర్శనీయుడుగా నిలిచాలని ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లి చైతన్య పరచాలని కోరారు. జ్యోతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మువ్వ రామారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి సుందరయ్య ప్రాణం పోశారన్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు సీట్లు ముఖ్యం కాదని ప్రజలకు మాత్రం కమ్యూనిస్టులు అవసరం చెప్పారు. పేదల ఉన్నంతవరకు కమ్యూనిస్టులు ఉంటారని తెలిపారు. వారి ఆశయాలు సిద్ధాంతాలను కార్యకర్తలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర,, సిపిఎం పట్టణం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రేమిడల పరశు రాములు, వరలక్ష్మి చౌదరి సీతారాములు, వినోద్ నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, అయూబ్,నాయకులు ఎండీ అంజాద్, దేశిరం నాయక్, అరుణ, గోవర్ధన, ఊర్మిళ, సైదమ్మ, పాపిరెడ్డి, గుణగంటి రామచంద్ర, పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్, కందుకూరి రమేష్, ఉన్న%శీ% వెంకటేశ్వరు, కొంరెడ్డి వెంకట్ రెడ్డి,బాబు నాయక్, పాతని శ్రీనివాస్, జగన్ నాయక్, సైదా నాయక్, వదూద్, చారి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఫెర్టిలైజర్ షాప్ దగ్ధం



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

పట్టణంలోని స్థానిక జగదాంబ సెంటర్లోని శ్రీ ఆదిత్య సాయి ఫెర్టిలైజర్ షాప్ లో ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వ్యవసాయానికి ఉపయోగపడే ఎరువులు పురుగుల మందులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ. రెండు కోట్ల 70 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు యజమాని పొద్దుటూరు నాగేశ్వరరావు తెలిపారు. సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పడం జరిగింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.

# పోడు భూముల సమస్య పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**




దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా పాలనలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.సోమవారం సిపిఐ నేరేడుగొమ్ము మండల 4వ, మహాసభ జిల్లా సమితి సభ్యులు యసాని పాండురంగా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిదిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మహాసభ ప్రారంబానికి ముందు ఏర్పాటు చేసిన సిపిఐ జండాను ఆయన ఆవిష్కరించారు.అనంతరం

జరిగిన సభలో నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎర్రజండా పోరాడుతుందని అధికారం లేకున్నా ప్రజల పక్షాన నిలబడిన ఎర్రజండా 100 ఏళ్ల ప్రస్థానంలో ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని అన్నారు. ప్రజలు బుర్జువా రాజకీయ పార్టీల వలలో పడి మోసపోకుండా కష్టాల్లో బాగమయ్యే కమ్యూనిస్ట్ పార్టీని అం దరించాలని అన్నారు.పార్టీని నేరేడుగోమ్ము మండలంలో విస్తరించాలని నాయకత్వం అదిశగా పనిచేయాలన్నారు. పార్టీలో రైతులు, మహిళలు,యువత, విద్యార్థులు, కార్మికు లను చేపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేరేడు గోమ్ము మండలానికి సంభందించిన లిఫ్ట్ లను ప్రభు త్వం త్వరతగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరందించాలని అన్నారు.నేరేడుగొమ్ము మండలంలో గిరిజనులు, ఇతర రైతులు ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం పోడు భూముల సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలని కోరారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా తడిసిన దాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం,అధికారులను ఆయన కోరారు.ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,జిల్లా సమితి సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి, యాసాని పాండు రంగా రెడ్డి, సిపిఐ మండలకార్యదర్శి బొమ్ము అచ్చయ్య,సహాయ కూరాకుల రమేష్,శాఖ కార్యదర్శులు బొమ్ము రామాంజనే యులు, మాసమోని బిక్షం,బెజవాడ లక్ష్మయ్య, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై శ్రద్ధ వహించండి



**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే.**

**ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై శ్రద్ధ వహించి వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు.సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా

1.ఇంజనీరింగ్....16
2.హెల్త్ %డ% సానిటేషన్.....14
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...07
4.టౌన్ ప్లానింగ్...56
5.మంచినీటి సరఫరా.......06
మొత్తం = 99

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చర్యలు



**సి డి ఏం ఏ డా.టి కే శ్రీదేవి**

**ప్లాంటు ఏర్పాటు కు ప్రత్యేక కమిటీ ఏర్పాటు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా పరిధిలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చర్యలు చేపట్టనున్నట్లు సిడిఏం ఏ డా.టి కే శ్రీదేవి తెలి పారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచ నలు చేశారు.బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి డి ఏం ఏ మాట్లాడుతూ నగరంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చర్యలు చేపట్టను న్నట్లు ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు చేయ డం జరుగుతుందని ఇందుకోసం ఈ అంశంలో నాలెడ్జ్ (విజ్ఞానం గల)ఉన్న వ్యక్తిని నియమిస్తామని జీ డబ్ల్యూ ఏం సి నగర పరిశుభ్రతను మెరుగుపర్చే దిశగా మరో ముందడుగు వేయనుందని ఇందుకోసం ప్రతి రోజు 20 టన్నుల మునిసిపల్ ఆర్గానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా రీసైకిల్ చేసి, కంప్రెస్డ్ బయో మీథేన్ గ్యాస్ గా మారుస్తూ వేస్ట్-టు-బయోమెథనేషన్ ప్లాంట్ను ఏర్పాటు చేయనున్నామని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో, రూపకల్పన నిర్మాణం వితరణ (ఆర్థిక సహకారం) నిర్వహణ బదలా యింపు ( డి బి ఎఫ్ ఓ టి)మోడల్ ఆధారంగా అమలు చేయడం జరుగుతుందని 25 ఏళ్ల కాలానికి ఒక ప్రైవేట్ సంస్థకు దీని నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. ప్రాజెక్టు లో నిర్వహణలో భాగంగా ప్రధాన అంశాలు రోజుకు 20 టన్నుల ఆర్గానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం.ఉత్పత్తి అయ్యే బయో కంప్రెస్డ్ మెథేన్ గ్యాస్ను మార్కెట్లో విక్రయించడం ద్వారా ఆదాయాని ఆర్జించడం మిగిలిన వ్యర్థాలను సురక్షితంగా 20 కిలోమీటర్ల దూరంలో గల ల్యాండ్ఫిల్ ప్రాంతాలకు తరలించడం పర్యా వరణానికి అనుకూలంగా గ్రీన్ బఫర్ జోన్ ఏర్పాటు చేయడం ప్రైవేట్ భాగస్వామ్యంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం. ఈ ప్లాంట్ వల్ల పరిశుభ్రత, రీసైక్లింగ్ పరిశుభ్ర ఇంధనం ఉత్పత్తి కలిసివచ్చి ఆర్థికం గా తోడ్పాటు అందిస్తుందని. ఇది స్వచ్ఛ భారత్, గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్ళి మరో కీలకమైన ముం దడుగుగా భావించవచ్చును అని సి డి ఏం ఏ తెలిపారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# మక్కా హజ్ యాత్రకు వెళ్తున్న షేక్ రఫీ బాయ్కి సన్మానం

**సన్మానించిన ఎండి.అజీజ్ పాషా, మత పెద్దలు, ముస్లిం సోదరులు**



నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం నుండి మక్కాహజ్ యాత్రకు వెళుతున్న షేక్.రఫీ బాయ్ కి ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఎండి.అజీజ్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఉస్మానియా మసీదులో నిర్వహించారు.

హజ్ యాత్రకు వెళ్తున్న వారు అల్లా దయతో క్షేమంగా వెళ్లి మక్కా యాత్ర పూర్తిచేసుకుని చేసుకుని దిగ్విజయంగా రావాలని ప్రత్యేకదువా, ప్రార్థనలుచేశారు.ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ముస్లింల మత పెద్ద ముక్తి మొహమ్మద్ గౌసుద్దీన్ హమాట్లాడుతూహజ్యాత్రవిశిష్టతను వివరించారు.

మక్కా యాత్ర (హజ్ యాత్ర) ఇస్లాం మతంలో చాలా ముఖ్య మైనదని, ఇది ముస్లింలు తమ జీవితంలో ఒక్కసారైనా తప్పనిసరిగా చేయవలసిన ఒక దివ్యమైనదని అన్నారు.

**మక్కా యాత్ర యొక్క ప్రత్యేకతలు**

కాబాను దర్శించడం మక్కా యాత్రలో అత్యంత ముఖ్యమైనది కాబాను దర్శించడమని, కాబా ఇస్లాం మతం లో అత్యంత పవిత్రమైన స్థలమని,(దేవుని ఇల్లు)యాత్రికులు కాబాను ఏడుసార్లు ప్రదక్షిణ (తవాఫ్) చేస్తారని తెలిపారు.

**అరాఫత్ మైదానంలో నిలబడటం**

హజ్ యాత్రలో యాత్రికులు అరాఫత్ మైదానంలో నిలబడి దేవుణ్ణి స్తుతించి, క్షమాపణ కోరుకుంటారని.ఇది యాత్రలో ఒక ప్రధానమైన కార్యక్రమమని, యాత్రికులు అరాఫత్ మైదానంలో నిలబడ్డాక మినీకి వెళ్లి,అక్కడ కొంత సమయం గడుపుతారని,మినీలో యాత్రికులు అల్లాహ్ ను స్మరించుకుంటారని,ప్రత్యేకమైన ప్రార్థనలు చేస్తారని, యాత్రి కులు జైమ్ల పవిత్ర స్థలాన్ని దర్శించి,అక్కడ పవిత్రమైన నీటితో స్నానం చేస్తారని అన్నారు.

**మక్కా మసీదులో ప్రార్థనలు**

మక్కా మసీదులో ప్రార్థనలు చేయడం కూడా హజ్ యాత్రలో ఒక భాగమే అని,ఈ మసీదు ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన మసీదులలోఒకటిఅనిఆయన అన్నారు.

**మదీనాకు వెళ్లడం**

హజ్ యాత్రలో భాగంగా యాత్రికులు మక్కా నుండి మదీనాకు వెళ్లడం కూడా ఒక ప్రత్యేకతని,మదీనాలో ముహమ్మద్ ప్రవక్త సమాధి ఉందని,అక్కడ యాత్రికులు దర్శనం చేసుకుంటారని,

హజ్ యాత్ర ఒక ఆధ్యాత్మిక అనుభవమని, యాత్రికులు ఈ యాత్ర ద్వారా దేవునితో మరింతగా కనెక్ట్ అవుతారని,తమ జీవితాలు మారుతాయని అని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, హాజీ అబ్దుల్ మజీద్ భాయ్,మౌలానా మక్సూద్ సాహెబ్, రషీద్ భాయ్,మదర్ ఖాన్,సిరాజ్,లతీఫ్ భాయి, నయీమ్, భాష,రాజవాలి బాబా,సుభాని,మీరా,జానీ మియా, ఖాజావలి, మోహిన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ పోలీస్ తనిఖీల్లో ఐదుగురికి సామాజిక సేవ శిక్ష 27 మందికి జరిమానా



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో, వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ %×గూ, ౧%. సత్యనారాయణ %గూజ్రూ% పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసు లో పట్టు బడిన (32) మంది వ్యక్తులను, మేజిస్ట్రేట్ అబ్బోజు. వేంకటేశం ఎదుట హాజరు పరచగా, %=%1. కొత్తపల్లి హర్షవర్ధన్ రెడ్డి %ం/శీ%, శ్రీనివాస్ రెడ్డి, %ఖ్రస్త్రవ%.36,వృత్తి. డ్రైవర్ %తీ/శీ% కోస్గి, మహబూబ్ నగర్, %=%2.తాళ్లపల్లి సిద్దార్థ %ం/శీ% సతీష్, %ఖ్రస్త్రవ%.27, వృత్తి.ఎలక్ట్రికల్ వర్క్స్ , %తీ/శీ% ఫోర్ట్ వరంగల్, వరంగల్, %=%3.సయ్యద్ రహీమ్ %ం/శీ% మూస, %ఖ్రస్త్రవ%.45,వృత్తి. ప్రైవేటు ఉద్యోగం %=/శీ% పుప్పాలగుట్ట, వరంగల్, %=%4.నర్ర నరేష్ %ం/శీ% శ్రీరాములు %ఖ్రస్త్రవ%.26,వృత్తి. కూలీ %తీ/శీ% మహబూబాబాద్, %=%5.సోమ లక్ష్మీనారాయణ %ం/శీ% వీరస్వామి, %ఖ్రస్త్రవ%.50,వృత్తి. కూలీ, %తీ/శీ% అబ్బానీకుంటా, వారంగల్, లకు (2) రోజుల జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగత (27) మంది వ్యక్తులకు 29,800/-రూపా యల జరి మానా విధించారు.డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (02) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 1500/- రూపాయల జరిమానా విధించనట్లు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. రామకృష్ణ తెలిపారు.

# పార్టీలకతీతంగా తిరంగా ర్యాలీలో పాల్గొన్న వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో బిజెపి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి చేపట్టిన తిరంగా యాత్ర సందర్భంగా పార్టీలకు అతీతంగా వరంగల్ కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు తిరంగా యాత్రలో పాల్గొని సంఘీ భావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆపరేషన్ సింధూర్ లో మన జవానులు ప్రాణాలను అడ్డుపెట్టి దేశానికి విజయం వచ్చేలా పోరాడారని వారి సేవలను కొనియాడారు.

# గురుకుల విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లెపల్లి మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురు కుల విద్యాలయంలో గతంలో చదివి, ఉపాధి లేని వారు ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శౌరీలు సూచించారు. 2017-2020 విద్యా సంవత్సరం మధ్య చదివిన 19-25 ఏళ్ల వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు కొండమల్లె పల్లి లోని కళాశాలలో మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నూతన ఎస్సైగా అజ్మీర రమేష్




నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా అజ్మీర రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొండ మల్లేపల్లి ఎస్సైగా పనిచేసిన ముత్యాల రామ్మూర్తి బదిలీపై చింతపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లడం జరిగింది. నూతన ఎస్సై అజ్మీర రమేష్ గతంలో దేవరకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై అజ్మీర రమేష్ గారికి ఘనంగా స్వాగతం పలికారు.